


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

పేజీలు 8

సోమవారం | 2 ఫిబ్రవరి 2026


## ఖాజీపేట టోల్ ప్లాజా సిబ్బంది

# నిర్లక్ష్యంతో జరుగుతున్న ప్రమాదాలు



**ఖాజీపేట మేజర్ న్యూస్:** ఖాజీపేట మండల పరిధిలోని టోల్ ప్లాజా నుంచి చెన్నూరు వరకు ప్రధాన రహదారిపై పలుచోట్ల విద్యుత్ వీధిదీపాలు వెలగకపోవడం తతో రహదారి పూర్తిగా అంధకారంలో మునిగి పోయిందని స్థానికులు ఆదివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళ చీకట్లు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. ముఖ్యంగా దుంపలగట్టు గ్రామానికి వెళ్లే దారిలో వెలుతురు కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం విరిగిపడి నెలలు గడుస్తున్నా, టోల్‌ప్లాజా సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు టోల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. రోడ్డు దాటుతున్న ప్రజలు, పాదచారులు వాహనదారులకు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు మిగతా 2లో




# శంకర్ దాదా "ఆర్ఎంపి"

- పేరు ఒకరిది, వైద్యం మరొకరిది,,,

- అట్లూరు మండలంలో హద్దు మీరుతున్న ఆర్ఎంపీలు, పిఎంపీలు

- అర్హతకు మించి వైద్యం - ప్రథమ చికిత్స పేరుతో ప్రాణాలపై చికిత్స

- అంతులేని దోపిడి - ప్రజల ప్రాణాలతో చెలగాటం

- గ్రామాల్లో డాక్టర్లుగా చలామణి ,,

-నిద్రమత్తులో జిల్లా వైద్యాధికారులు



రోగులకు సెలైన్‌ల ఎక్కించడానికి బండ ఏర్పాటు చేసి దృశ్యం




2లో

# మా గోడు అధికారులకు పట్టదా?

* ఫిర్యాదు చేసినా స్పందించారు ఎందుకు?

* అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు బలికావాలా,,

* చర్యల పై మీనమేషాలు ఎందుకు





**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** హస్తివారి పల్లిలోని సర్వే నంబర్ 1862 (1168.42ఎకరాలు)లో ప్రస్తుత క్వారీ అనుమతులను రద్దు చేసి కొత్త లీజులను తిరస్కరించడంపై ప్రజలు నాయకుల విన్నపాలు బూడిదలో పోసిన పన్నీరులా తయారైంది. ఆర్ఎస్ఆర్ ప్రకారం ఈ భూమి "మేతబీడు పోరంబోకు" అని నమోదై ఉన్నా, మితిమీరిన అరాచకాలతో స్థానికులకు తీవ్ర ఆరోగ్య సమస్యలు కలిగిస్తున్నందున స్థానిక ప్రజలు గత డిసెంబర్లో జిల్లా ఉన్నత అధికారికి అభ్యంతరాలను తెలియజేశారు. హస్తివారి పల్లి మరియు చుట్టుపక్కల గ్రామస్తుల తరపున, సర్వే నంబర్ 1862 (1168.42 ఎకరాలు)లో జరుగుతున్న అరాచకాలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఆర్ఎస్ఆర్ ప్రకారం ఈ భూమికి స్పష్టంగా "మేతబీడు పోరంబోకు" (పశువుల మేతభూమి)గా వర్గీకరించబడింది; అయినప్పటికీ, క్వారీ యజమాని తన పలుకుబడిని ఉపయోగించి అక్రమంగా అనుమతులు పొందారనీ, ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న కార్యకలాపాలు ప్రజలకు పెను ముప్పుగా మారాయనీ, విపరీతమైన దుమ్ము, కాలుష్యంవల్ల మిగతా 2లో

◆ ప్రతీ పనికి ఓ రేటు

◆ లంచం ఇస్తేనే దరఖాస్తులకు మోక్షం

◆ కీలక పాత్ర పోషిస్తున్న ఆ ఇద్దరు అధికారులు..

◆ వసూలు చేసిన సొమ్ములో కింద నుంచి పైవరకు వాటాలు

◆ ప్రభుత్వాలు మారినా.. తీరుమారని రెవెన్యూ శాఖ

◆ ప్రక్షాళనకు దృష్టి సారించని పాలకులు

# రెవెన్యూలో అవినీతి ఊడలు.!




**రాజంపేట,మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా.. పాలకులు ఎంత మంది మారినా.. రెవెన్యూ శాఖలో అవినీతికి మాత్రం అడ్డుకట్ట పడడంలేదు. ఏపని జరగాలన్నా ఆయా ఉద్యోగుల స్థాయిని, సంబంధిత పనిని బట్టి లంచం డిమాండ్ చేయడం ఆనవాయితీగా మారింది. అవినీతి నిరోధకశాఖ దాడుల్లో పట్టుబడుతున్నా, కేసులు నమోదు అవుతున్నా.. లంచాలు తీసుకోవడానికి మాత్రం వెనుకాడడం లేదు. ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించి, డబ్బులు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. మొత్తం మీద రెవెన్యూ శాఖలో అవినీతి ఊడలు బలంగా నాటుకు పోయాయి. ఇందుకు నిదర్శనమే పార్లమెంట్ కేంద్ర మైన రాజంపేట తాహసిల్దార్ కార్యాలయం అని చెప్పడంలో సందేహం లేదు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరూ కీలకమైన అధికారులు ధనార్జనే లక్ష్యంగా పెట్టుకుని విధులను నిర్వర్తిస్తున్న...లు మిగతా 2లో

# ముఖ్యమంత్రిపై నీచ వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం

**-అగ్రహారం సొసైటీ చైర్మన్ గుర్రంపాటి హరినాథ్ రెడ్డి**



**ఖాజీపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిని నీచంగా దూషించడమే కాకుండా,సభ్య సమాజం అసహ్యించుకునే రీతిలో ఆయన మాతృమూర్తిపై సైతం అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత ఆక్షేపణీయమని అగ్రహారం సొసైటీ చైర్మన్ గుర్రంపాటి హరినాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇవి వైసీపీ అనుసరిస్తున్న క్రిమినల్ మార్కు రాజకీయాలకు పరాకాష్టగా నిలుస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో గత వైయస్సార్ ప్రభుత్వ తప్పిదాలను సిట్ నివేదిక స్పష్టంగా వెలుగులోకి తెచ్చిన నేపథ్యంలో, హిందూ సమాజం మొత్తం వైఎస్ఆర్ పార్టీ అవినీతి వ్యవహారాలను తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. దీనిని తట్టుకోలేక దిక్కుతోచని స్థితిలో ఉన్న వైసీపీ, అంబటి రాంబాబు వంటి వ్యక్తులను రంగంలోకి దించి ప్రజల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయిస్తోందని ఆరోపించారు. ఇటీవల వైసీపీ మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి మద్యం వ్యవహారంలో 'అంతిమ లబ్ధిదారుడు ఎవరు?' అనే అంశంపై సిట్ ముందు కీలక సమాచారం బహిర్గతం చేసినట్లు వార్తలు రావడం కూడా ఈ పరిణామాలకు కారణమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ ఒక కుట్రాత్మక వ్యూహంతో తన మాజీ మంత్రులు,నాయకులను రెచ్చగొట్టి రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులు తలెత్తేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. తాము చేసిన తప్పుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి నీచ వ్యాఖ్యలు, రెచ్చగొట్టే రాజకీయాలకు వైసీపీ పాల్పడుతోందని, ఇది ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు మరో నిదర్శనమని గుర్రంపాటి హరినాథ్ రెడ్డి స్పష్టం చేశారు.

# రెవెన్యూలో అవినీతి ఊడలు.!

**(మొదటి పేజీ తరువాయి)**ఎంఆర్ఓ ఆఫీసులో రాత్రిపూట బంధువులు,స్నేహితులతో కలిసి టైంపాస్ చేసుకుంటా ఉంటారని విమర్శలు కూడా ఉన్నాయి.ఇక కీలకమైన అధికారికి గతంలో వాళ్ల తల్లి పేరు మీద డీకేటి పట్టా సర్వేనెంబర్ 70లో 13 సెంట్లు ఉన్నట్లు డీకిడీ రిజిస్టర్ లో చూపించి ఈ మధ్యకాలంలో 70 లక్షలకు బేరం చేసి అమ్మినట్లు సమాచారం. ఇవన్నీ అవినీతి మీద కమిటీ వేసిపై అధికారులు విచారిస్తే నిజాలు బయటికి వస్తాయని ప్రజలు అనుకుంటున్నారు. షేక్ మస్తానీ అనే మహిళ నెల క్రితం ఫ్యామిలీ సర్టిఫికెట్ అప్లై చేస్తే ఎటువంటి పరిశీలన చేయకుండానే రిజెక్ట్ చేశారు. చేసిన వెంటనే ఆ మహిళ తన తమ్ముడుకు రిజెక్ట్ చేసిన విషయం తెలియజేయడంతో అతను సదరు అధికారి నీ నిలదీస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ ఫ్యామిలీ సర్టిఫికెట్ ఎందుకు ఏ పని కోసం అప్లై చేశారు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వగా ఇప్పటికి కూడా ఫ్యామిలీ సర్టిఫికెట్ మళ్లీ అప్లై చేసిన కూడా ఇంతవరకు సర్టిఫికెట్ ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని సదరు మహిళ వాపోయింది. ఇలా ఒకటి రెండు కాదు ఇలా కాసులు లేకపోతే కనీసం పలకరింపు కూడా ఈ కార్యాలయంలో ఉండదని పలువురు వాపోతున్నారు. ఇదే విషయం పై రాజంపేట తహసిల్దార్ వివరణ కోసం ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

# మా గోడు అధికారులకు పట్టదా?



**(మొదటి పేజీ తరువాయి)**స్థానికులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారనీ, అలాగే పంటలు అరటి మరియు మామిడి తోటలు దెబ్బతింటున్నాయనీ, అంతే కాకుండా, అతివేగంగా వెళ్లే వాహనాల వల్ల ప్రాణనష్టం జరగడం, భారీ బ్లాస్టింగ్ ల వల్ల నివాస గృహాలు, విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడం వంటివి జరుగుతున్నాయనీ గతంలోనే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశామని. ప్రజల ఆరోగ్యంపై ఇన్ని దుష్ప్రభావాలు ఉన్నప్పటికీ, యజమాని మళ్ళీ అదే ప్రాంతంలో మరిన్ని కొత్త క్వారీ లీజుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారనీ, గతంలో ఇచ్చిన ఫిర్యాదుపై అధికారులు చేస్తున్న నిర్లక్ష్యంతోనే ప్రస్తుతం మరిన్ని క్వారీలు పుట్టుకొస్తున్నాయని, కావున దయచేసి స్పందించి ప్రస్తుతమున్న క్వారీ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని మరియు ఈ భూమిపై కొత్త దరఖాస్తులను ఖచ్చితంగా తిరస్కరించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో లింగరాజుపల్లి, హస్తివారి పల్లి, మిట్టపల్లి, దొమ్మరాచపల్లి, పెద్దకారంపల్లి, గుండాలపల్లి మరియు చర్లోపల్లి గ్రామస్తులు సమర్పించిన విన్నపాలను పరిశీలించి, ఆర్ ఎస్ ఆర్ రికార్డుల ప్రకారం పర్యావరణాన్ని కాపాడాలని బాధితులు వేడుకుంటున్నారు. దాదాపు అర్జీ ఇచ్చి నెలరోజులు పైగా పూర్తయిన నేటికీ అధికారుల నిర్లక్ష్యం వలన సమస్య పరిష్కారం కాలేదని, కావున వెంటనే పరిస్థితిని సమీక్షించి ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుచున్నారు.

# శంకర్ దాదా "ఆర్ఎంపి"

**అట్లూరు,మేజర్ న్యూస్:** అట్లూరు మండలంలో ఇష్టారాజ్యంగా ఆర్ఎంపీలు, పీఎంపీలు గ్రామాలలో చేసే వైద్యంపై జోరుగా విమర్శలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అర్హత లేకపోయినా ఆసుపత్రి టైపులో చిన్న రూములు ఏర్పాటు చేసుకొని ప్రథమ చికిత్స కేంద్రం పేరిట బోర్డులు పెట్టుకుని ఆర్ఎంపీలు, పిఎంపీలు అట్లూరు మండలం లోని క్రాస్ రోడ్డుతో మొదలుకొని 12 పంచాయతీ గ్రామాలలో ఇళ్ల చుట్టూ తిరుగుతూ అరకొరా వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఏ చిన్న సమస్య వచ్చి ప్రజలు ఆర్ఎంపీ, పిఎంపీల దగ్గరకు వెళ్తే పెద్ద ఆసుపత్రి కంటే ఎక్కువ చికిత్సలు, పరీక్షలు చేయించి ప్రజలకు జోబులకు చిల్లులు పెడుతున్నారు. పరీక్షలు చేయడం, ఇంజక్షన్లు వేయడం, మందులు ఇవ్వడంతో పాటు ఏకంగా ఆపరేషన్ చేసేలా కూడా తమ వైద్యాన్ని విస్తరిస్తున్నారు. చూడటానికి ఆర్ఎంపీ అయినా ఎంబిబిఎస్ డాక్టర్ తరహాలో ఆరోగ్యం బాగలేదని వచ్చిన వారికి ఇంజక్షన్లు వేయడం, సెలైన్లు పెట్టడం, మందులురాయడం నిబంధనలు ఉల్లంఘించి అర్హతకు మించి వైద్యంచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారని ప్రజల నుండి బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారి దగ్గరకు వచ్చిన రోగులకు వారి ఇల్లదగ్గరకు ఆర్ఎంపీలు వెళ్ళినప్పుడు రోగులతో మండలంలోనే కాకుండా కొన్నిచోట్ల బయట క్లినిక్ లు, ఆసుపత్రులు, మెడికల్ షాప్ లు మావే ఉన్నాయని డాక్టర్లు కూడా మనోళ్లే ఉన్నారంటూ ఏ డోస్ కావాలన్నా ఎలాంటి మందులైన దొరుకుతాయంటూ మీరు మా దగ్గరి కే రండి మమ్మల్ని పిలవండి, మీ ఇంటికి వచ్చి వైద్యం చేస్తాం అంటూ మందులు, సెలైన్ల బ్యాగు బైక్ లలో వెంటబెట్టుకుని గ్రామాలలో తిరుగుతూ అందిన కాడికి వారి దగ్గర ఫీజు, వైద్యం పేరిట డబ్బులు దోచుకుంటున్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని నిబంధనలు ఉన్నా మమ్మల్ని అడిగేది ఎవరు ఆపేదెవరు అన్న తరహాలో చెలరేగిపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

> **శంకర్ దాదా ఎంబిబిఎస్ అనే సినిమాలో మాదిరి బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో శంకర్ దాదా ఆర్ఎంపీలు మొదలై మొబైల్ ట్రీట్మెంట్ నడుపుతూ ప్రజలను నిలువుల దోచుకుంటున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రథమ చికిత్స చేయవలసిన ఆర్ఎంపీ డాక్టర్లు అది తప్ప అన్ని చికిత్సలు చేస్తూ ఎంబిబిఎస్ డాక్టర్ల కంటే బాగానే సంపాదిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. బహిరంగంగా ఈ తంతు జరుగుతున్న అధికారులకు మాత్రం ఎవరివైనా ప్రాణాలు పోతే గాని ఇటు వైపు చూసే తీరిక మాత్రం ఉండదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.**

## అవసరాన్ని ఆసరాగా మార్చుకుంటున్న వైనం,,,

గ్రామాల్లో ప్రజలు ఆర్థికంగా వెసులుబాటు లేకపోవడం, పట్టణాలకు వెళ్లి ఎంబిబిఎస్ డాక్టర్ దగ్గర చూపించుకోలేకపోవడం, అందునా పట్టణంలోని ఆసుపత్రికి మేమే వెళ్ళాలి ఆర్ఎంపీ డాక్టర్ అయితే పిలిస్తే వస్తాడు, రోజు గ్రామాల తిరుగుతూనే ఉంటాడని, ఆరోగ్యం బాగోక ఆర్ఎంపీలను సంప్రదిస్తుండటం తో ప్రజల అవసరాలను ఆసరాగా మార్చుకొని వారి అనారోగ్యాన్ని ఆర్ఎంపీలు, పీఎంపీలు క్యాష్ చేసుకుంటూ లక్షల గడిస్తున్నారు. అంతేకాదు అర్హతకు మించి వైద్యం చేస్తూ హైడోస్ యాంటిబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, ఇస్తూ ప్రజల ప్రాణాలపై ప్రభావం పడేలా వ్యవహరిస్తున్నారు. ఆర్ఎంపీ వైద్యులు గ్రామాలలో మెడికల్ షాప్ టైపులో మందులన్నీ దొరికేటట్లుగా రూమ్ ని ఏర్పాటు చేసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా ప్రాథమిక చికిత్సకు మించి సెలైన్లు యాంటీబయాటిక్స్ ఇంజక్షన్లు ఇస్తుండటంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నది కొన్ని సందర్భాల్లో ఆర్ఎంపీలు చేసిన వైద్యం కుదరకుంటే, పట్టణ ప్రాంతాల్లో ముందుగానే కుదుర్చుకున్న మల్టీస్పెషాల్టి హాస్పిటల్స్ కు , ఎంబీబీఎస్ డాక్టర్స్ దగ్గరకు రిఫర్ చేస్తూ కమిషన్లు కొడుతున్నారు. అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న పేద, మధ్య తరగతి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఆర్ఎంపీలు ఇష్టానుసారంగా పరిమితికి మించి వైద్యం చేస్తున్నారు. అట్లూరు మండలానికి పదుల సంఖ్యలో ఆర్ఎంపీలు, పీఎంపీలు గ్రామాలలో తిరుగుతున్నారు అంతేకాకుండా కొంతమంది రూమ్ లు ఏర్పాటు చేసుకుని అక్కడే మందులు సెలైన్లు బాటిల్స్, గ్యాస్ పెడుతున్నారు

## జోరుగా హైడోస్ ఆంటీబయాటిక్స్ ,,

ప్రథమ చికిత్స చేయవలసిన ఆర్ఎంపీలో అన్ని చికిత్సలో వేలు పెడుతూ అధిక మోతాదులో ఉండే ఆంటీబయాటిక్ ఇంజక్షన్లు, మాత్రలు ఇస్తుండడంతో అప్పటికప్పుడు ఆ ప్రభావం మంచి ఫలితం చూపుతుండడంతో చాలామంది ప్రజలు ఆర్ఎంపీల్ని ఆశ్రయించడం తో ఆర్ఎంపీలో ఏకంగా మొబైల్ ట్రీట్మెంట్ మొదలుపెట్టారు. నేరుగా గ్రామాల్లో ఇంటి వద్దకే వెళ్లి వైద్యం చేయడం అది సఫలం అయితే భారీగా గుంజడం విఫలమైతే తమకు అనుకూలమైన ఆసుపత్రులకు సిఫారసు చేయడం షరా మామూలు అయింది. ఆర్ఎంపీలు వచ్చిరాని వైద్యంతో ప్రజలకు ముప్పు తెస్తుంటే, ఒకవేళ ప్రజల ప్రాణాల మీదికి వస్తే మాత్రం వారు వెంటనే వచ్చేది ప్రభుత్వ ఆసుపత్రులకు. ఎందుకంటే ఆదాయం వస్తే సరే ఆపద వస్తే ఆ నిందను ప్రభుత్వ ఆసుపత్రి పై మీద వేసేందుకు కూడా కొందరు ఆర్ఎంపీలు వెనుకాడడం లేదని పలు విమర్శలు వస్తున్నాయి.

అసలు ప్రథమ వైద్యం చేయవలసిన వ్యక్తులు యాంటీబయాటిక్ డోర్స్ అధికంగా ఉండే ఇంజక్షన్లతో పాటు, బహిరంగంగానే సెలైన్లు ఎక్కిస్తూ వైద్యం చేస్తుంటే మరి వైద్యాధికారులకు ఎందుకు కనిపించడం లేదు అంటే దీని వెనుక చాలా తతంగమే నడుస్తుందన్న ఆరోపణలు వస్తున్నాయి. అసలు ఆర్ఎంపీగా ఒకరి పేరు బోర్డులో పెట్టుకుని మరొకరు వైద్యం చేస్తుంటే ప్రజలకు తెలియకపోవచ్చు కానీ మరి అధికారులు ఎంత నిద్రమత్తులో ఉన్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒకవేళ ప్రజల ప్రాణాలు పోయిన ఏదో ఒక సాకు చూపి తప్పించుకునేందుకు ముందుగానే పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అసలు ఆర్ఎంపీల హద్దు ఎంత మేర ఉండాలో ఎన్నిసార్లు చెప్పినా అవి బోర్డులు పెట్టడానికి సరిపోతున్నాయి కానీ అమలులో మాత్రం శూన్యం అనేది అర్థమవుతుంది. మరి ఇందుకు ప్రధాన కారణం అధికారుల అలసత్వమే అనేది స్పష్టంగా అర్థమవుతుంది. బోర్డులో ఒకరి పేరు పెట్టి రూమ్ లో వేరొకరిని పెట్టి వైద్యం చేపిస్తున్నారూ అంటే ఆ ఆర్ఎంపి ఎక్కడికి వెళ్ళాడు అని ఆరా తీస్తే కర్నూల్ కు వెల్లాడని మూసివేస్తే వచ్చే జనాలు, పేషెంట్లు పోతారని డబ్బులు చేజారిపోతాయని అతడి కుర్చీలో వేరొకరిని కూర్చోబెట్టి గత వారం రోజుల నుండి వైద్యం చేపిస్తున్నారూ అంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అక్కడికి వచ్చే పేషెంట్లు, ప్రజలు ఇతడికి వైద్యం వచ్చా అని సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎవరైతే ఏం అవే మందులు అవే యాంటీబయటిక్ అవే ఇంజక్షన్లు, అవే సెలైన్లు, గ్యాస్ పెట్టడం ఇదే పని కదా చెప్తే ఎవరైనా చేస్తారని అనుకున్నాడో ఏమో గత వారం రోజుల నుంచి వేమలూరులో పేషెంట్లకు వైద్యం చేస్తున్నారు. ఏం అర్హత ఉందని ఆరా తీస్తే ఇతడు కర్నూల్ లోని అశ్విని హాస్పిటల్ లో ఐసీయూలో ఓటిగా పనిచేస్తున్నానని మా అన్న నన్ను ఇక్కడ ఉండమన్నాడని ఎవరున్నా ఇదే ట్రీట్మెంట్ కదా ఏమవుతుంది అని చెప్పడం చూస్తుంటే ప్రజల ప్రాణాలు అంటే ఎంత లెక్కలేదో అర్థమవుతుంది. ప్రజలు ఈ ఆర్ఎంపి తో పాటు గ్రామాలలో చాలామంది ఆర్ఎంపీలు పేద మధ్య తరగతి ప్రజలను దోచుకుంటున్నారు. గ్రామాల్లో ఆర్ఎంపీలు పీఎంపీల ఆకృత్యాలకు అడ్డుకట్ట వేయాల్సిన వైద్యాధికారులు ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్న తీరు పట్ల తీవ్రవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చూద్దాం ఇప్పుడైనా జిల్లా వైద్యాధికారులు చర్యలు తీసుకుంటారో లేక అంత తీరికి మాకెక్కడుంది అని చూసి చూడనట్లు వ్యవహరిస్తారో లేచి చూడాలి.

# ఖాజీపేట టోల్ ప్లాజా సిబ్బంది నిర్లక్ష్యంతో జరుగుతున్న ప్రమాదాలు

**(మొదటి పేజీ తరువాయి)**ప్రమాదాలు తప్పినా, టోల్ సిబ్బంది మాత్రం ఏమాత్రం స్పందించకపోవడం ప్రజల ప్రాణాలపై చిత్తశుద్ధి లేకపోవడమేనని విమర్శలు గుప్పించారు. టోల్ వసూళ్లు మాత్రం క్రమం తప్పకుండా వసూలు చేస్తూ, కనీస భద్రతా ఏర్పాట్లు చేయడంలో టోల్‌ప్లాజా సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై వీధిదీపాలు వెలగకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని, ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే దానికి పూర్తిగా టోల్‌ప్లాజా సిబ్బందే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా టోల్ ప్లాజా సిబ్బంది నిద్ర మేల్కొని తక్షణమే విరిగిపడిన విద్యుత్ స్తంభాన్ని మరమ్మతు చేసి, వీధిదీపాలు వెలిగించేలా చర్యలు తీసుకుని ప్రమాదాలను నివారించాలని దుంపలగట్టు వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## బ్రౌన్ గ్రంథాలయం మన వారసత్వ సంపద వై.వి.యూ




పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : సి.పి.బ్రౌన్ నివసించిన స్థలంలో రూపుదిద్దుకున్న బ్రౌన్ స్మారక గ్రంథాలయం మన వారసత్వ సంపదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రభుత్వ కార్యదర్శిబాలాజీ దిగంబర్ మంజూలె అన్నారు. ఆదివారం ఆయన సి.పి.బ్రౌన్ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఆ సందర్భంగా బాలాజీ దిగంబర్ మంజూలె మాట్లాడుతూ అరుదైన తాళపత్ర గ్రంథాలను, తామ్ర పత్రాన్ని, ఘంటాలను, పుస్తకాలను గ్రంథాలయంలో భద్రపరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బ్రౌన్ గ్రంథాలయ నిర్మాణ విశేషాలను, గ్రంథాలయంలోని విలువైన తెలుగు సాహిత్య గ్రంథాల విశిష్టతను జానమద్ది విజయ భాస్కర్ వెంట ఉండి వివరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పుస్తకాలను చదివేవారి సంఖ్య గణనీయంగా తగ్గుతోందన్నారు. విద్యార్థులు తప్పక గ్రంథాలయాన్ని సందర్శించి మన పూర్వీకుల సాహిత్యాన్ని చదివి ప్రేరణ పొందాలని కోరారు. విశ్వవిద్యాలయ అధికారులను, బ్రౌన్ గ్రంథాలయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహా మండలి సభ్యులు జానుమద్ది విజయభాస్కర్, సహాయ పరిశోధకులు డాఎం భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, గ్రంథాలయ సిబ్బంది రాణి, అరుణకుమారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యంగా బడ్జెట్

**- భవిష్యత్ ఆర్థిక విధానాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు**

**- బిజెపి నేత గాలి హరిప్రసాద్**




వేంపల్లె మేజర్ న్యూస్: వికసిత భారత్ లక్ష్యంగా ఆదివారం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 3.0 పాలనలో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ 9వ సారి బడ్జెట్ ని ప్రవేశపెట్టారన్నారు. ఇది ఆర్థిక వృద్ధి, ఉద్యోగ, సృష్టి, రైతు, పేదల శ్రేయస్సు తదితర వాటిపై దృష్టి సారించేలా యువశక్తి బడ్జెట్ గా నిలుస్తోందన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగబోతోందని తెలిపారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యానికి అణుగుణంగా ఈ బడ్జెట్ రూపొందించారని వెల్లడించారు. అలాగే ఏపి బడ్జెట్ లో పన్నుల వాటా కింద రూ.64,362 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ఏపి అభివృద్ధికి అండగా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు.

## అంబటి నోరు అదుపులో పెట్టుకో

**-సీఎంపై, అనుచిత వ్యాఖ్యలు తగదు**

**-టిడిపి మాజీ మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి**



**సిద్ధవటం, మేజర్ న్యూస్:** మాజీ మంత్రిగా బాధ్యత మరిచి బజారు రౌడీల రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని టిడిపి మండల మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి పేర్కొన్నారు శీతవటం మండలంలోని జ్యోతి గ్రామం నందు తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, విమర్శలు చేయాలంటే మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేసుకోవాలని అంతే తప్ప నోరు ఉంది కదా అని బజారు రౌడీల మాట్లాడితే తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న సీఎంపై మరోసారి నోరు జారితే త్రీవ పరిమాణం ఉంటాయన్నారు.

## మంత్రి సబితమ్మ ను కలిసిన సిద్ధవటం టీడీపీ నేతలు

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు పెనుగొండలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిద్ధవటం మండల,నియోజకవర్గ అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల అవసరాలపై మంత్రితో చర్చించామన్నారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీరు,విద్యుత్, పింఛన్లు తదితర అంశాలపై మంత్రి గారికి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి సబితమ్మ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కాడే చెంచయ్య నాయుడు, సీనియర్ టిడిపి నేత బాలినేని సుబ్బరాయుడు పాల్గొన్నారు.



# బూతులు మాట్లాడటం వైసిపి పార్టీ డీఎన్‌ఏలోనే ఉంది..!

**-ఇందుకు నిదర్శనంఅంబటి రాంబాబు వాక్యాలు..**

**-డిసిసి ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి..**



**బద్వేల్ మేజర్ న్యూస్:** ఒక ఉన్నత హోదాలో పదవులను అలంకరించిన నాయకులను అనవసర ముగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తన కుటుంబీకులపై సమాజంలోని ప్రజలు ముక్కున వేలు వేసే విధంగా బూతులు తిడుతూ అసభ్య పదజాలంతో దూషించడం చూస్తుంటే బూతులు మాట్లాడటం వైసిపి పార్టీ డీఎన్ఏ లోనే ఉంది అనేందుకు నిదర్శనంఅంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై బూతులు తిట్టడమే ఇందుకు నిదర్శనం అని డిసిసి ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. పదవి వ్యామోహంతో అధికారంలో ఉన్న నాయకులను తిడితే రాబోయే రోజులలోనైనా వైయస్ జగన్మోహన్ రెడ్డి వద్దగుర్తింపు వస్తుందని బూతులు తిట్టడంపరాకాష్టకు నిదర్శనం అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంఅభివృద్ధిలో ముందుకు దూసుకెల్లడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు కూటమి ప్రభుత్వంలో ముందుకు రావడంతోఓర్వలేని తనముతో తెలుగుదేశంపార్టీపై మా నాయకుడు చంద్రబాబు నాయుడు పై అనిచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆయన చేసిన వ్యాఖ్యలుఅత్యంత దారుణం అన్నారు. వ్యక్తిగత మాట్లాడడం వైసిపి పార్టీ లోని నాయకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఏమో గాని నే ఉందని ఇందుకు నిదర్శనం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అసభ్య పదజాలంతో వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలే ఎందుకు నిదర్శనం అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపినా మీ పద్ధతి మారలేదు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై నోరు పారేసుకోవడం నీ అవివేకానికి పరాకాష్టఅన్నారు. నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు ఏం వెలగబెట్టావో రాష్ట్రం మొత్తం చూసింది. నీ నీచమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే.. ప్రజలే నీ నోటికి తాళం వేస్తారు. రాజకీయాల్లో హుందాతనం నేర్చుకో, లేదంటే చరిత్ర హీనుడివిగా మిగిలిపోతావుఅని ఆయన ఎద్దేవా చేశారు.

## సినీ నటుడు బండ్ల గణేష్ పాదయాత్రకు కూటమి నేతలు ఘనస్వాగతం..!

**- బండ్ల గణేష్‌కు సంఘీభావం తెలిపిన టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ చేపట్టిన తిరుమల పాదయాత్ర ఆదివారం వైయస్సార్ కడప జిల్లా చేరుకుంది. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదల కావాలని కోరుకుంటూ, ఆయన విడుదలయ్యాక హైదరాబాద్ నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తానని బండ్ల గణేష్ మొక్కుకున్నారు. ఆ మొక్కును తీర్చుకోవడంలో భాగంగానే ఆయన ఈ పాదయాత్రను కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఆదివారం వైయస్సార్ కడప జిల్లా దువ్వూరు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక కూటమి, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజలు బండ్ల గణేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, ఆయనకు సంఘీభావం తెలిపారు. మధ్యాహ్నం స్థానిక కళ్యాణ మండపం నందు భోజన విరామం తీసుకుని మళ్లీ మూడు గంటల నుంచి పాదయాత్ర మొదలుపెట్టారు. సాయంత్రం గుడిపాడు గ్రామం వద్ద దువ్వూరు మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణరెడ్డి, టీడీపీ నాయకులు గంగిరెడ్డి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, బోరెడ్డి వెకటరెడ్డి (చిన్న) తదితరులు కలిసి పాదయాత్ర చేస్తున్న బండ్ల గణేష్‌కు సంఘీభావం తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో కడప ఉక్కుకు మరోసారి మొండిచేయ్యి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విరణాల శివకుమార్ విమర్శ**




**కడప, ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్‌లో కడప ఉక్కు పరిశ్రమకు మరోసారి నిధులు కేటాయించక పోవడం అన్యాయమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విరణాల శివకుమార్ తీవ్రంగా విమర్శించారు. కడప జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో అయినా కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయిస్తారనే ఆశతో ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నప్పటికీ, ప్రతిసారి నిరాశే ఎదురవుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన హామీలలో కడప ఉక్కు పరిశ్రమ ఒక కీలక అంశమని గుర్తు చేశారు. ఏపీ అభివృద్ధి అంటే అమరావతి, పోలవరమే కాకుండా రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన హామీలను కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అమరావతి, పోలవరానికి వేల కోట్ల రూపాయలు కేటాయించిన కేంద్రం, కడప ఉక్కు విషయంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. కడప ఉక్కు పరిశ్రమ ఆంధ్రుల హక్కు అని, దీనివల్ల వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వలసలు తగ్గే అవకాశం ఉందన్నారు. కడప ఉక్కుకు నిధులు సాధించడంలో రాష్ట్ర ఎంపీలు మరోసారి విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా ఎంపీలు పార్లమెంట్‌లో గళం విప్పి కడప ఉక్కు పరిశ్రమకు నిధులు రాబట్టాలని, లేకపోతే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతను కలుపుకుని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్, నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎస్పీ సార్ నా కుమార్తెకి న్యాయం చేయండి

**- లైంగికంగా వేధించి,ఇబ్బందులకు గురిచేస్తున్నారు**

**- బాధితురాలి తల్లి షేక్వే ఫాతిమా వేడుకోలు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పశువుల మేపడానికి ఒంటరిగా వెళుతున్న తన కుమార్తెని లైంగికంగా వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,బండమీదపల్లె పంచాయతీ,వెలిగల్లుకి చెందిన షేక్ యూసుఫ్ బాషా భార్య షేక్ ఫాతీమా తెలిపారు. ఆదివారం స్థానిక ది మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ విషయంపై పెద్దమండ్యం పోలీస్ స్టేషనులో పిర్యాదు చేసిన కేసు నమోదు చేయకుండా ఎస్.ఐ కేసు లేకుండా చేయడం కోసం ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విషయంపైన మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డియస్పి,ఎస్పీకి ఫిర్యాదు చేసిన కూడ ఎస్.ఐ కేసు నమోదు చేయకుండా తిప్పుకొంటూ మనోవేదనకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. తనకు ముగ్గురు ఆడపిల్లలు వున్నారని,తమ కుటుంబ జీవనం కోసం ఆవు,మేకలను మేపడానికి తమ కుమార్తె బయటకు వెళ్లేదని,ఈ నేపథ్యంలో వెలిగల్లుకు చెందిన హరికృష్ణ కుమారుడు గణేష్ గత ఆరు నెలలుగా వేధిస్తు ఒకరోజు ఊరు సమీపంలోని టమోటా తోటలో గణేష్ తన స్నేహితుడు సహకారంతో చేతులు,కాళు కట్టేసి అత్యాచారానికి పాల్పడ్డాడని వాపోయారు. అప్పటి నుంచి వేధింపులు మరింత ఎక్కువయ్యాయని, అలాగే బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గణేష్,వారి అనుచరుల నుండి మా కుటుంబాన్ని కాపాడాలని ప్రార్థించారు. అదేవిధంగా సియంపి రాష్ట్ర నాయకులు గజ్జల రమణయ్య మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో పోలీసులు వైఖరి ఆక్షేపనీయమన్నారు. మహిళల రక్షణ కోసం పెద్దపీట వేస్తున్నామని కూటమి ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# పులివెందులలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



- 614 ఓపీల నమోదు
- ఎముకలు, కండరాల నొప్పులపై సమగ్ర వైద్య పరీక్షలు

**పులివెందుల మేజర్‌న్యూస్:** కడప కేంద్రంగా పనిచేస్తున్న విద్యాసాగర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి ఆదివారం పులివెందులలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఘనంగా విజయవంతమైంది. ఈ శిబిరానికి పులివెందుల పట్టణంతో పాటు పరిసర గ్రామాలప్రజలనుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో మొత్తం 614 మంది ఓపీ లు నమోదు కాగా, పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ శ్రీలక్ష్మిలు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు అందించారు. ముఖ్యంగా ఎముకలకు సంబంధించిన సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పులతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రోగులకు అవసరమైన ఎక్స్‌రే పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా నిర్వహించడం విశేషం. దీర్ఘకాలంగా ఎముకలు, కండరాల నొప్పులతో ఇబ్బంది పడుతున్న రోగులను సవివరంగా పరిశీలించిన వైద్యులు, జీవనశైలి మార్పులు, వ్యాయామాలు, చికిత్సా విధానాలపై పలు సూచనలు చేశారు. అలాగే అనుభవజ్ఞులైన ఫిజియోథెర పిస్ట్ డాక్టర్లు వెంకట్, కే.వి. సాయి కిషోర్ లు రోగులకు ఫిజియోథెరపీ సేవలు అందించారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. వైద్యుల సేవాభావానికి పులివెందుల ప్రజలు , పులివెందుల ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కే.వి.సాయి కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల లడ్డూ , ఆరవ శ్రీధర్ అంశాల దృష్టి మరల్చేందుకే వైకాపా నేతలపై దాడులు

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :**

నిన్న వైకాపా నేత అంబటి రాంబాబు నేడు జోగి రమేష్‌లపైనవారిఇళ్లపైన దాడులు అప్రజాస్వామికం అని రావులపల్లి సర్పంచ్ ఖాజీపేట సర్పంచుల సంఘం అధ్యక్షులు వైకాపా నేత పైడేల శివ రామిరెడ్డి అన్నారు. ఆదివారంనాడు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తెదేపా వారు తిరుమల లడ్డు పవిత్రతను దెబ్బతినేల దారుణమైన అబాండాలు వేస్తూ వస్తున్నారు సిట్ దర్యాప్తు అనంతరం లడ్డు లో ఎలాంటి కల్తీ జరగలేదని నివేదిక ఇచ్చిన తర్వాత ప్రజల్లో వైకాపా పైన వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక తిరుమల లడ్డు పైన మరోమారు దారుణమైన అబాండాలు వేస్తూ విజయవాడ లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దానిని ఖండించిన పాపానికి అంబటి రాంబాబు పైన దాడులు చేయడం ఇంటిపైకి వెళ్లి భయానక వాతావరణం సృష్టించి ఇంటిని తగలబెట్టడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని మద్దతుగా నిలచిన వైకాపా నేత జోగి రమేష్ ఇంటిపైన పెట్రోల్ బాంబులతో దాడులు చేయడందారుణంఅనిఅన్నారు. ఏదైనా ప్రజాస్వామికంగా చట్టబద్ధంగా ఎదుర్కోవాలని ఇలా చట్టాన్ని చేతిలోకి తీసుకోవటం గతితప్పన శాంతిభద్రతలకు తార్కాణమని అన్నారు. తిరుమల లడ్డూ అంశాన్ని , రాసలీలల ఎమ్మెల్యే గా ఆరోపణలు ఎదుర్కొంటున్న కూటమి ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ అంశాల్ని దారిమళ్లించడానికి వాళ్ళు చేసిన తప్పుల్ని ప్రజల దృష్టి నుంచి తప్పించుకునేందుకు తెదేపా ఆడుతున్న నాటకాలు సృష్టిస్తున్న గొడవలు అని ప్రజలందరికీ అర్థమవుతుందనీ ఆయన అన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని సునిశితంగా గమనిస్తున్నారని మీరెన్ని డ్రామాలు వేసినా వాటిని గమనిస్తున్న ప్రజలు సరైన సమయంలో మీకు బుద్ధిచెబుతారనీ అన్నారు.

# మామిళ్లపల్లి జగనన్న కాలనీలో నీటి ఎద్దడి

- ప్రభుత్వ పైపులైన్ తొలగించి వ్యక్తిగత వినియోగం
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం, కడప కార్పొరేషన్ పరిధిలోని మామిళ్ల పల్లి జగనన్న కాలనీలో తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. కాలనీలో నివసిస్తున్న ప్రజలు నీటి కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన మోటార్లు పాడైపోవడంతో నీటి సరఫరా పూర్తిగా అంతరాయం ఏర్పడింది. ఈ విషయంపై కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి స్పందన కనిపించడంలేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో, కాలనీలోని కొందరు వ్యక్తులు చందాలు వేసుకుని మోటార్లను రిపేర్ చేయించడంతో పాటు, తమ ఖర్చులతో పైపులైన్లు ఏర్పాటు చేసుకుని తాత్కాలికంగా నీటి అవసరాలను తీర్చుకుంటున్నారు. అయితే ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని, ఒక వ్యక్తి ప్రభుత్వమే ఏర్పాటు చేసిన ప్రధాన పైపులైన్‌ను పూర్తిగా తొలగించి, ఎలాంటి అనుమతి లేకుండా నేరుగా తన ఇంటికి మోటార్ నుండి కనెక్షన్ తీసుకున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ విషయం చాలా మందికి తెలియక, మోటార్ పనిచేయడం లేదని లేదా నీరు రావడం లేదని అనుకుంటూ ప్రజలు మౌనంగా సహించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆస్తిని వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడం అక్కడి ప్రజలను తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. “ఇంట్లో దొంగను ఈశ్వరుడైన కనిపెట్టలేడు” అన్న సామెతను తలపించేలా, కాలనీలో చాలా కాలంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైర్లు, పైపులు, ఇతర సామగ్రి గల్లంతవుతూనే ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ దొంగతనాలు బయట నుంచి వచ్చిన వారివల్ల కాదని, అదే కాలనీలో నివసిస్తున్న కొందరు వ్యక్తులే రెక్కీ నిర్వహించి, పద్ధతి ప్రకారమే ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ మోటార్లకు సంబంధించిన పైపులైన్లు, కేబుళ్లు పలుమార్లు తీసుకెళ్లినా వాటికి సరైన రక్షణ లేకపోవడం, చూసుకునే నాథుడు లేకపోవడం గమనార్హం. ప్రజలు తమ స్థాయిలో కొంత భద్రత ఏర్పాటు చేసుకున్నా అది సరిపోవడం లేదని, సమస్య మరింత ముదిరే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు వచ్చి పరిశీలించి, అక్రమ కనెక్షన్లపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ ఆస్తిని రక్షించడంతో పాటు కాలనీవాసులకు నిరంతర నీటి సరఫరా కల్పించాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# అంబటిపై చర్యలు తీసుకోవాలి

- టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి
- సిఎం చంద్రబాబుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వైసిపి నేత అంబటి రాంబాబు వ్యాఖ్యలు సమాజానికి సిగ్గు చేటు అని, సిఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేంపల్లె మండలంతెలుగుదేశం పార్టీ కన్వీనర్ రామమునిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అంబటి రాంబాబు వ్యవహారం హద్దులు దాటిందని, సిఎం చంద్రబాబుపై అంబటి ఉపయోగించిన భాష.. సభ్య సమాజం తలదించుకునేలా ఉందని మండిపడ్డారు. అంబటి వాడిన భాషను ఆయన కుటుంబ సభ్యులు సమర్థిస్తారా? ఛీ కొడతారా? అనే ప్రశ్నను ప్రజలు ముందుంచారని తెలిపారు. అలాగే ఈ వ్యవహార శైలిపై ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఏ విధమైన చర్యలు తీసుకొంటారు..ఆయనప్రాతినిధ్యంవహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఏపిసిఎంచంద్రబాబుకుఅంబటిరాంబాబు బేషరతుగా క్షమాపణచెప్పాలనివిజ్ఞప్తిచేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిఎం చంద్రబాబుపై అంబటి వ్యాఖ్యలు సమాజానికి సిగ్గు చేటు అని ఘాటుగా విమర్శించారు. ఈ



కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమ కుమార్,నాయకులుపాపిరెడ్డి,డక్కారమేష్, మహమ్మద్, ఫయాజ్, మల్లికార్జున, నారాయణ, చంద్ర, గిరి, మదార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బండెన్న స్వామి మహాశివరాత్రి ఉత్సవాలకు విచ్చేయండి

- టిడిపి జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబుకి ఆహ్వానం
- ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం,బీరంగి సమీపంలోని గూగూటికోనలో వెలసినశ్రీ బండెన్న స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులుటీటీడీపాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబుని ఆలయ పిఠాధిపతి శ్రీపగడాల లక్ష్మీపతి స్వామి ఆహ్వానించారు. ఆదివారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ప్రసాద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన స్వామిజీ,ఫిబ్రవరి 15న జరిగే శివరాత్రివేడుకలఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను,ఉత్సవాల నిర్వహణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మాఘపౌర్ణమి వేడుకలు

– శ్రీషిర్డీసాయి ఆలయ కమిటీ సభ్యులు



**వేంపల్లె మేజర్ న్యూస్:** భక్తీ శ్రద్ధలతో మాఘ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు శ్రీషిర్డీసాయి ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఆదివారం ఆలయ 30వ వార్షికోత్సవం సందర్భంగా భక్తుల సహకారంతో వేడుకలను వైభవంగా నిర్వహించారు. అర్చకుడు శంకరమంచి ప్రసాద్ శర్మ నేతృత్వంలో స్వామికి విశేష పూజలుచేశారు. స్వామిని తోమాలలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యంకల్పించారు. అలాగే సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ గర్భగుడి చుట్టూ పల్లకి సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు చేశారు.

# మాజీమంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మేయర్ పాక సురేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ ఆదివారం చిత్తూరు జిల్లా సదుం మండలంలో మాజీ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డినిమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ పాకసురేష్ రాష్ట్రంలోజరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి పెద్దిరెడ్డి తో చర్చించారు. కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై రాష్ట్రంలో అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇసి సభ్యులు మసీమా బాబు , డిప్యూటీ మేయర్ బండినిత్యానందరెడ్డి ,కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి 15వ డివిజన్ ఇంచార్జ్ బ్రహ్మానంద రెడ్డి నాయకులు చౌటపల్లి శివా రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటి నుంచే ఫిర్యాదు 1100 ద్వారా

■ ప్రజలకు చేరువైన పాలన ■ వేగవంతమైన పరిష్కారం ■ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో - సోమవారం 1100 సేవలు ■ వల్లూరు తహసీల్దార్ శ్రీవాణి

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన పిజిఆర్ఎస్ (స్పందన) సేవల కోసం ప్రతిసారి కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, ప్రజలు తమ ఇంటి నుంచే మొబైల్ ఫోన్ ద్వారా 1100 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని వల్లూరు తహసీల్దార్ శ్రీవాణి తెలిపారు, ఆదివారం విలేకరుల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు, ప్రభుత్వ స్పష్టమైన మార్గదర్శకాలమేరకుప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేశామని పేర్కొన్నారు, ప్రజలు స్పందన కార్యక్రమానికి పదేపదే వచ్చి వ్యయప్రయాసలు పడాల్సిన అవసరం లేకుండా, సాంకేతికతను వినియోగించి ఇంటి నుంచే



ఫిర్యాదు చేసే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని వివరించారు, ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యేలా, పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలనే లక్ష్యంతో 1100 కాల్ సెంటర్ వ్యవస్థను జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో అమలు చేస్తున్నారని తెలిపారు, 1100 ద్వారా నమోదు అయ్యే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖ అధికారులు బాధ్యతగా స్వీకరించి, నిర్దేశిత కాలవ్యవధిలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు, అయితే మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ / గ్రీవెన్స్ డే (స్పందన) కార్యక్రమాన్ని కూడా ప్రజలు సద్వినియోగంచేసుకోవచ్చని,కానీ అత్యవసర సమస్యలు ఉన్నవారు ఏటువంటి సమస్యలైనా నేరుగా 1100కు ఫోన్ చేయడం ద్వారా వెంటనే ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని సూచించారు, ప్రజాసేవే లక్ష్యంగా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఫిర్యాదుకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నారన్నారు,వల్లూరుమండల ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకుని తమ సమస్యలకు సులభంగా పరిష్కారం పొందాలని పిలుపునిచ్చారు..

# అంబటి బూతుల రాజకీయాలు అసహ్యం

■ చంద్రబాబు మాతృమూర్తిపై దూషణకు – టిడిపి ఫైర్

■ సంస్కారం లేని అంబటి వ్యాఖ్యలు

■ వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ ఛైర్మన్ లేబర్ నాగేశ్వర్ రెడ్డి



**వల్లూరు మేజర్‌న్యూస్** : వైఎస్ఆర్ సీపీ నాయకుడు అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై, ఆయన మాతృమూర్తిని ఉద్దేశించి అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలను వల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సొసైటీ ఛైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు, ఆదివారం వల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఒక ప్రజానాయకుడిగా, ఒక మనిషిగా ఉండాల్సిన వ్యక్తి ఈ స్థాయికి దిగజారడంఅత్యంత దురదృష్టకరం అన్నారు, అంబటి రాంబాబు మాట్లాడిన భాష సభ్యసమాజంలో తిరిగే మనిషి మాట్లాడే మాటలేనా, నువ్వు అసలు మనిషివేనా అంటూ ఘాటుగా విమర్శిం చారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, ఆయన మాతృమూర్తిని దూషించడం అంటే తెలుగు సమాజాన్నే అవమానపరచడమే అన్నం తినే ఎవ్వరూ ఇలాంటి మాటలు మాట్లాడరు, సంస్కారం అంటే ఏంటో తెలియని రాజకీయానికి ఇది నిదర్శనం అన్నారు, వైఎస్ఆర్ సీపీ నాయకుల బూతుల రాజకీయాలను ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని, అందుకే ఆ పార్టీని ప్రజలు పరిపాలన నుంచి దూరం పెట్టారన్నారు, మీ అధ్యక్షుడికైనా, మీ నాయకులకైనా ముందుగా ఎలా ప్రవర్తించాలో నేర్పించండి, పార్టీ క్రమశిక్షణ ఉంటే ఇలాంటి చిల్లర మాటలు రావు అని హెచ్చరించారు, తెలుగుదేశం పార్టీ సంస్కారానికి, క్రమశిక్షణకు ప్రతీక అని పేర్కొన్న నాగేశ్వర్ రెడ్డి, మా పార్టీలో ప్రతి కార్యకర్తకు అధినేత మాటే శాసనం. రోడ్లపై ఆంబోతుల్లా తిరుగుతూ బూతులు తిట్టమని, ప్రజలపై నిరుచుకుపడమని మా పార్టీ ఎప్పుడూ నేర్పలేదు. ప్రజానాయకుడు అంటే బాధ్యత, హుందాతనం ఉండాలని అన్నారు, అసభ్య మాటలతో రాజకీయాలు చేయడం వైసీపీ నాయకులకు మాత్రమే చెల్లుతుందని, తెలుగుదేశం పార్టీ అలాంటి రాజకీయాలకు పూర్తిగా వ్యతిరేకమన్నారు, ఇలాంటి వ్యాఖ్యలపై వైసీపీ అధిష్ఠానం వెంటనే చర్యలు తీసుకోవాలి లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు, అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగంగా చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలన్నారు, తెలుగుదేశం కార్యకర్తలు తిరగబడితే ఆంధ్రప్రదేశ్ లోనే కాదు భారతదేశంలో కూడా ఉండలేవు అంబటి రాంబాబు అంటూ ఘాటుగా హెచ్చరించారు..

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై ఉచిత శిక్షణ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) డెవలప్‌మెంట్ అసోసియేట్ అంశంపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉన్నత విద్య, పోటి పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప అన్నారు. ఆదివారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కౌన్సిల్ ఫర్ స్కిల్స్, కాంపిటేషన్స్ భాగస్వామ్యంతో రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాత్ర, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణకు సంబంధించి రూ.26 వేలు ఫీజును ఆ సంస్థ ప్రతినిధులు ట్రిపుల్ ఐటీలోని 170 మంది విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు నమోదు చేసుకున్నారు. శిక్షణ అనంతరం ఇటర్నషిప్ అవకాశాలు, ఉద్యోగాలకు అనుకూలంగా మార్చడం జరుగుతోందని నిపుణులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఇటి అధికారులు విద్యాసాగర్, రామ్మోహన్ రావు, ఎస్టాబ్లిష్మెంట్ కోఆర్డినేటర్ డా.సుధాకర్ రెడ్డి, ఒంగోలు ట్రిపుల్ ఐటీ అకాడమిక్ డీన్ డా.తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్‌ను కలిసిన టిడిపి శ్రేణులు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రముఖ నటులు, సినీ నిర్మాత బండ్ల గణేష్ ను ఆదివారం ఎర్రగుంట్ల కు చెందిన టిడిపి శ్రేణులు కలిశారు. బండ్ల గణేష్ హైదరాబాదు నుంచి తిరుమలకు సంకల్పయాత్ర చేస్తున్న సంగతి విధితమే. చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్న బండ్ల గణేష్ స్వామివారిమొక్కులో భాగంగా సంకల్పయాత్ర చేపట్టడం జరిగింది. ఆదివారం దువ్వూరు వద్దకు బండ్ల గణేష్ చేరుకోవడంతో ఎర్రగుంట్ల కు చెందిన ఎస్.నరసింహారెడ్డి, శ్రీనివాసులు, టిడిపి అభిమానులు కార్యకర్తలు అక్కడికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం సంకల్ప యాత్రకు వారు సంఘీభావంతెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అభిమానంతో చేపట్టిన ఈ యాత్ర విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు.

## జివిఆర్ ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా బలిజ కులస్తులకు సులభంగా వివాహం



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** బలిజ యువతీ యువకులకు బలిజ కులస్తులకు సుల భంగా వివాహం జరగడం కోసమే జివిఆర్ ఉచిత వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేసినట్లు వేదిక వ్యవస్థాపకుడు రిటైర్డ్ ఇంజనీర్ జి. వి. రమణ తెలిపారు. ఆదివారం జివిఆర్ ఉచిత బలిజ కుల వివాహ పరిచయ వేదిక స్థానిక కెఎస్సార్ అండ్ సిఆర్సీ బలిజ సంఘం కళ్యాణ మండపం నందు జివిఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేదిక వ్యవస్థాపకుడు జి. వి. రమణ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి ఈ వేదిక ద్వారా పెళ్ళికాని యువతీ యువకులకు వివాహాలు చేయటానికి వివాహ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా దాదాపు కొన్ని వందల పెళ్ళివేడుకలు జరిగి వుంటాయని తెలిపారు. ఎటువంటికమీషన్లులేకుండా ఉచిత మధ్యవర్తిత్వంతో తల్లిదండ్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జివిఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం చంద్రశేఖర్ మాట్లాడుతూ దాదాపు 45వివాహపరిచయవేదికలునేటివరకు నిర్వహించామని,ప్రొద్దుటూరులోఇదిరెండవదని వివరించారు. దాదాపు 98 మంది యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. బలిజ కుల బాంధవులు తమ జివిఆర్ ఉచిత వివాహ పరిచయ వేదికలో నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.ఈకార్యక్రమంలో వేదిక సభ్యులు ఆకుల చంద్రశేఖర్, శివ గోపాల్, సాంబయ్య, గుర్రప్ప,స్టూడియోప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య అందించడమే బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ ప్రత్యేకత

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో కూడిన విద్య అందించడమే బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ ప్రత్యేకత అని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ నిర్వాహకురాలు బసిరెడ్డి శ్వేత రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక యర్రగుంట్ల బైపాస్ రోడ్డు సాయి రాజరాజేశ్వరి సినీహబ్ కాంప్లెక్స్ లో బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి వారి బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫీసుని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాలవరదరాజులరెడ్డిశుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ముక్తియార్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డిశివచంద్రారెడ్డి,లింగాపురంఏజిఆర్‌బ్యాంకు ఛైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, యువనాయకులు బచ్చలప్రతాప్, కొనిరెడ్డి హర్ష వర్దన్ రెడ్డి పాల్గొన్నారు.



# షూటింగ్ బాల్ పోటీలకు ఆరుగురు విద్యార్థులు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలానికి చెందిన 6 మంది విద్యార్థులు ఈనెల 8వ తేదీన పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికై తమ సత్తా చాటారు. ములకలచెరువు ఆక్స్ఫర్డ్ సిబిఎస్సి పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాల,బాలికల జట్లు ఎంపిక చేశారు. అందులో తంబళ్లపల్లె మోడల్ స్కూల్ కు చెందిన కరీమున్నీసా, గౌస్ మహమ్మద్, అర్షాద్ తోపాటు కన్నెమడుగు హైస్కూల్ కు చెందిన రుషిత, మానస, ప్రియా ప్రవల్లిక లు షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మోడల్ స్కూల్ విద్యార్థులు పోటీ పరీక్షలతో పాటు క్రీడల్లో సైతం సత్ఫలితాలు సాధించడంపై ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, కన్నెమడుగు హెడ్మాస్టర్ మదన్మోహన్, పి



ఈటిలు అధ్యాపక బృందాన్ని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి, ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ఎంపీడీవో పట్నాయక్, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవోలు ప్రసాద్, మారుతీ కుమార్, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప అధికారులు ప్రశంసల జల్లు కురిపించారు.

# ముఖ్యమంత్రిని అవమానపరిచే వ్యాఖ్యలను సహించేది లేదు

టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సీత వెంకటసుబ్బయ్య.



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబుచేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని ఆయన అన్నారు.రాజకీయాల్లో విమర్శలు నిర్మాణా త్మకంగా ఉండాలి గానీ, వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడటం తగదని స్పష్టం చేశారు. గతంలో కూడా అసెంబ్లీ వేదికగా చంద్రబాబు కుటుంబాన్ని అవమానించిన చరిత్ర అంబటి రాంబాబు దేనని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఉచిత కృత్రిమ పాదాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వెంకటేశ్వర్లపేట లోని సరస్వతి విద్యా మందిరంలోఆదివారం మానవతస్వచ్ఛంద సేవా సంస్థ ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో చేనేత ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత కృత్రిమ కాలు/చెయ్యి అమరిక శిబిరం,నెలవారి సమావేశం నందు పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య ఉచిత కృత్రిమ పాదాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ కృత్రిమ కాలు, చెయ్యి అమర్చే వీలుకల్పించివారిజీవితాలలోకొత్తవెలుగులునింపడం శుభపరిణామమన్నారు.

# అహంకారానికి నిదర్శనం అంబటి...

అనుచిత వ్యాఖ్యల అంబటి...మాటలు వెనక్కి తీసుకో

టిడిపి మండల అధ్యక్షుడు ఎస్‌పిజిఆర్ డిమాండ్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రిచంద్రబాబుపై అధికారం కోల్పోయి అసహ నంతో అంబటి మాట్లాడిన మాటలు సభ్య సమాజం తల దించు కునేలా ఉందని, వ్యక్తిగత దూషణలతో, అవమానకర వ్యాఖ్యలతో, వైసీపీ నాయకుల నోటి దూలతో ప్రజల్లో భ్రష్టు పట్టినా వారి వక్ర బుద్ధి ఇంకా మారలేదని వారి ఖర్మ కు వారే బాధ్యులని సభ్య సమాజంలో అటువంటి వ్యాఖ్యలు ఎవరూ హర్షించరని, అనుభవజ్ఞుడైన నాయకుని పై కనీస గౌరవం, మర్యాద, విజ్ఞత లేకుండా మాట్లాడితే టిడిపి శ్రేణులు క్షమించవని వెంటనే అంబటి """రాంరాం" బాబు చంద్రబాబు నాయుడుకి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు..

# నేడు ఖాజీపేటలో రెవెన్యూ క్లినిక్



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) నిర్వహించనున్నట్లుతహసీల్దార్‌వెంకట రమణమ్మ తెలిపారు. ఈ సమావేశానికి కడప రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జాన్ ఇర్విన్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుండి రెవెన్యూ సంబంధిత సమస్యలు, వినతులు, అర్జీలను స్వీకరించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఖాజీపేట మండల ప్రజలు తమ రెవెన్యూ సమస్యలపై అర్జీలను సమర్పించుకోవచ్చని, ఇందుకోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే వినతులుఅందజేయవచ్చునితెలిపారు. ఖాజీపేటమండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకటరమణమ్మ కోరారు.

# చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** అంబటి రాంబాబు ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం చేసిన అతి పెద్ద తప్పు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో తయారు చేయడమేనని ఆరోపించారు. ఇది కేవలం ఆహార కల్తీ మాత్రమే కాదని కోట్లాది మంది భక్తుల విశ్వాసాలపై చేసిన తీవ్రమైన దాడిగా అభివర్ణించారు. ప్రసాదం అనేది దేవుడి దగ్గర నుంచి భక్తుడి చేతికి చేరే పవిత్రమైన వస్తువని అలాంటి ప్రసాదంలో కల్తీ చేయడం అంటే వారికి దేవుడి భయం కూడా లేదని ప్రజలపై లెక్క కూడా లేదని విమర్శించారు. లాభం కోసం లడ్డునే వదలని వారు రేపు ఇంకేమి వదులుతారోనని ఆందోళన వ్యక్తం చేశారు. భక్తి పేరుతో వ్యాపారం చేయడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరు చేసినా ఏ పార్టీకి చెందిన వారైనా ఎంత పెద్దనాయకులైనాసరే దోషులను వదిలిపెట్టకూడదని డిమాండ్ చేశారు. రాజకీయా లకు అతీతం గానిజం బయటకు రావాలనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై న్యాయపరమైన విచారణ జరుగుతుందనే భయం తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసభ్య పదజాలంతో చంద్రబాబు నాయుడు పై దూషణ లకు పాల్పడుతూ రాక్షసానందం పొందు తున్నారని ఆరోపించారు. ప్రపంచం గర్వించదగ్గ విజనరీ నాయకుడిగా చంద్రబాబునాయుడుని అంతర్జాతీయ ప్రముఖులు ప్రశంసిస్తుంటే ఇక్కడ మాత్రం వైసీపీ నాయకులు బూతులు తిడుతూ రాష్ట్రానికి ఉన్న మంచి పేరును చెడగొడుతున్నారని విమర్శించారు. ఇది గత ప్రభుత్వం కాదని అసభ్య పదజాలంతో మాట్లాడే వారిపై చట్టపరమైన చర్యలుతప్పవని హెచ్చరించారు. నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమిప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తోందని ఆయన తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఒరిగింది ఏమీ లేదు

మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పార్లమెంటులో ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారాం 9వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని గత బడ్జెట్లో గాని ఈ బడ్జెట్ లో గాని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా ఒరిగింది ఏమీలేదని, ఎన్ .డి. ఏ . లో కీలక భాగస్వామిగా ఉంటూ తెలుగుదేశం పార్టీ సహకారంతో నడుస్తున్న. కేంద్ర ప్రభుత్వంలో. రాష్ట్రానికి నిధులు సాధించడంలో చంద్రబాబు విఫలమయ్యారని మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి పేర్కొన్నారు. అమరావతికి గాని, పోలవరానికి గాని,విభజన హామీలలో ప్రత్యేక నిధులు ఇవ్వవలసి ఉన్నను బడ్జెట్లో కేటాయించకపోవడం, కడప స్టీల్ ప్లాంట్ మరియు రాష్ట్రంలో కొత్తగా రైల్వే లైన్‌లు ప్రవేశ పెట్టలేదన్నారు. గతంలో భాకరాపేట నుండి గిద్దలూరు కి రైల్వేలైన్ ఏర్పాటు కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే సర్వే కూడా జరిగిందని నిధులు మాత్రం కేటాయించలేద న్నారు. ఈ బడ్జెట్లో ఏపీ కి ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు ఆశ పెట్టుకున్నారని తెలిపారు. టూరిజం,మెడికల్ కు కొంత బడ్జెట్ పెంచడం జరిగిందని,ఫార్మా రంగానికి కొంత ఊపు ఇవ్వడం జరిగిందని రక్షణ రంగానికి



భారీగా బడ్జెట్లో పెంచారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గే విధంగా లేవని, పెట్రోలు. డీజిలు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిలు తగ్గినను కేంద్రం మనకు తగ్గించడం లేదన్నారు.

# చంద్రబాబుపై మరోసారి నోరు జారితే ఖబర్దార్



**పులివెందుల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పై అర్ధ రైతు వ్యాఖ్యలు చేసిన వైఎస్‌ఆర్‌సిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు అసభ్య పదజాలంతో దూషించడం సబబు కాదని వెంటనే ఆయన బహిరంగంగా నారా కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం అంబంటి రాంబాబు నారా కుటుంబం పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అహోబిలాపురం మెయిన్ స్కూల్ వద్ద ఉన్న నాలుగు రోడ్ల కూడలిలో రాంబాబు దిష్టిబొమ్మను తెదేపా నాయకులు దగ్ధం చేశారు రాంబాబు డౌన్ డౌన్ అంటూ అక్కడున్న కార్యకర్తలు అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ రాంబాబు లాంటి నాయకులు సమాజంలో తిరగనివ్వ కుండా ప్రజలందరూ ఎదురు తిరగాలని కోరారు. ఇలాంటి బాష మాట్లాడు తుండడంతోనే వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడ రాలేదని అన్నారు. సభ్య సమాజం తల దించుకొనేలాగావ్యాఖ్యలుఉన్నట్లువారన్నారు. రామాంజ

- అంబటిరాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిడిపి నాయకులు
- నారా కుటుంబ సభ్యులకు అంబటి క్షమాపణ చెప్పాలి
- తెదేపా రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూ గుట్ల మధు

నేయులు మగ్గం ప్రసాదు సుబ్బారెడ్డి హరినాథ్రెడ్డి అంకల్ రెడ్డి బాబా ఫక్రుద్దీన్ రియాజ్ మనోహర్ వల్లెపు శివవరాం ఫయాజ్ గణేష్ దేవకుమార్ గండి సుబ్బరాయుడు చంటి రాజ్ కుమార్ ఏబు ప్రశాంత్ అక్రమ్ మంజుల సీను పాల్గొన్నారు

# మిట్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన ర్యాలీ

– హాజరైన గ్రామజ్యోతి సొసైటీ ప్రతినిధి బి.సుభద్ర

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో గ్రామజ్యోతి సొసైటీ (మదనపల్లి),ది మూమెంట్ గ్లోబల్ ఫౌండేషన్ (ముంబై) వారి సహకారంతో మానవ అక్రమ రవాణా,మహిళలు – పిల్లల ప్రాథమిక హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మిట్స్ యూనివర్సిటీ ప్రాంగణం నుండి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.కమల్ బాషా కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూనివర్సిటీ నుండి అంగళ్లు కూడలి వరకు ర్యాలీ సాగించి విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామజ్యోతి సొసైటీ ప్రతినిధి బి.సుభద్ర మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు,చిన్నపిల్లల అపహరణ,బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి సమస్యలతోపాటు నకిలీ ఏజెంట్లను నమ్మి కువైట్,సౌదీ,ఖతార్ వంటి దేశాలకు వెళ్లి మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదివేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లల అపహరణ,ర్యాగింగ్,సైబర్ నేరాలు వంటి ఘటనలు జరిగితే 100,181, 1930, 1098 నంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని సూచిస్తూ పోలీస్ శాఖ తక్షణ సహాయం అందిస్తుందని తెలిపారు. ర్యాలీ అనంతరం గ్రామజ్యోతి సొసైటీ ప్రెసిడెంట్ బి.సుభద్ర విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి యూనివర్సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మిట్స్ యూనివర్సిటీ ఎన్.ఎస్.




ఎస్ ఆఫీసర్ పి.రాజేష్ మాట్లాడుతూ ర్యాలీ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి,ప్రో–ఛాన్సలర్ ఎన్.ద్వారకా నాథ్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్–ఎస్ విద్యార్థులు,కో–ఆర్డినేటర్ పి.రాజేష్ ,గ్రామ జ్యోతి సొసైటీ ప్రెసిడెంట్ బి.సుభద్ర,ముదివేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవి నాయక్ పాల్గొన్నారు.

# 300 మంది జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

▪ భక్తులతో పోటెత్తిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాగణం ▪ చెన్నూరు,ఖాజీపేట మండలాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు పెన్నా నది తీరంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా కొలువుదీరిన శ్రీ రమా సహిత సత్య నారాయణ స్వామి ఆలయం ప్రాంగణంలో ఆది వారం స్వస్తి శ్రీ చాంద్రమాన విశ్వాసు నామ సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి రోజు కావడంతో చెన్నూరు కు చెందిన ఆధ్మాత్మిక వేత్తలు భక్తులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ వ్రతానికి 300 మంది సతీ సమేతంగా జంటలు ఆసీనులయ్యారు.చెన్నూరుకు చెందిన వేద పండితులు కమలాకర్ స్వామి వేదమంత్రాలు మధ్య ఉదయం మూలమూర్తులకు ప్రత్యేక అభిషేక పూజలు పూలతో ప్రత్యేక అలం కరణ నిర్వహించారు. స్వామివారి ఎదుట ప్రత్యేక అలంకరణతో వ్రతానికి సంబంధించిన స్వామివారి మంటపం కలశాలు ఏర్పాటుచేసి అలంకరించారు. 9 గంటల నుంచి 12 గంటల వరకు ఆశీనులైన భక్తుల చేత వేద పండితుడు వ్రతాన్ని చేయిం చారు.సాంప్రదాయ వస్త్రాల లతో వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొన్నారు.అధిక సంఖ్యలో వస్తున్న భక్తులను దృష్టిలో పెట్టుకొని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహిళా సేవకులను ఏర్పాటు చేశారు.చెన్నూరు మండలం చెన్నూరు, కొండపేట, దళతాపురం. కనుపర్తి, బలిసింగాయపల్లి. ఉప్పర పల్లి,రామనపల్లి. కుక్కరాయపల్లి,శివాలపల్లి గ్రామా ల నుంచి ఖాజీపేట మండలం చెన్న ముక్క పల్లి. చమర్లపల్లి.కొత్తనెల్లూరు. కొత్తపేట.గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు. మాఘ పౌర్ణమి కావడం కావడంతో ఆలయ ప్రాగణం భక్తులతో పోటెత్తారు. స్వామివారిని దర్శించుకునేందుకు అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటుచేశారు. భక్తులకుతీర్థప్రసాదాలుఅందిం చారు. మధ్యాహ్నం





12 గంటల నుంచి భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. మాఘ పౌర్ణమి పురస్కరించుకొని చెన్నూరు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆల యంలో శ్రీ సత్యనారా యణ స్వామి వ్రతం నిర్వ హించారు.ఈ వ్రతంలో ఆర్యవైశ్యులు వారి కుటు ంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలుపూలతోఅలంకరణ నిర్వహించారు. చెన్నూ రు శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో విశిష్ట పూజలు నిర్వహించారు.శ్రీ మల్లేశ్వర స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. చెన్నూరులోని పడమట వీధి,బ్రాహ్మణ వీధి,కె.ఆర్ కాలనీ. గోసుల కళ్యాణమండపం ప్రాంతాల్లో వెలసిన సాయిబాబా ఆలయాల్లో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

# అంబటి వాక్యాలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి

– దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసిన వాక్యాలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ చదివి మంచి లా కాలేజీలో పట్టా పొందిన అంబటి రాంబాబు మాట్లాడిన బూతు పురాణాలు రౌడీలు, ఏమీ తెలియని వారు, నిరక్షరాస్యులు మాట్లాడినట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు తల్లిని విమర్శిస్తూ లకారంతో దూషించడం కడుపుకి అన్నం తింటున్నావా గడ్డి తింటున్నావా నని సంస్కారహీనుడిలా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయాలలో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని పదవికి వ్యక్తికి గౌరవం లేకుండా మాట్లాడడం నీ నీచ సంస్కృతికి అద్దం పడుతోందన్నారు. నీ చదువుకి నీ భాషకు ఎక్కడ పోలిక లేదని ప్రజా ప్రతినిధిగా ఓ మాజీ మంత్రిగా



పని చేశారంటే జనం ఆశ్చర్యపోతారు అన్నారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రిని వారి తల్లిని ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలు మంచిది కాదన్నారు. చంద్రబాబు నాయుడుకి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే త్వరలో ప్రజలే నీకు తగిన బుద్ధి చెబుతారన్నారు.

# ఒంటిమిట్టలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

▪ ఆగ్రహం వ్యక్తం చేసిన ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లు ▪ ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి ,జెడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;** ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను మండల కేంద్రమైన ఒంటిమిట్టలో టిడిపి నాయ కులుదగ్ధం చేశారు. వారు మాట్లాడుతూ రాజకీయ సంస్కృతి, సంప్రదాయాలు తెలియని పార్టీ వారు ఎవరైనా ఉన్నారంటే అది వైసిపి వారేనని చెప్పు కొచ్చారు. రాజకీయంగా సీఎం చంద్రబాబు విమర్శించలేక ఆయనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేస్తున్నారని, ఇకనుంచి అలా చేస్తే తెలుగు తమ్ముళ్లు ఊరుకోబోమన్నారుఈ కార్యక్రమంలో టిడిపిప్రధానకార్యదర్శిఆలూరు వెంకట సుబ్బయ్య. సీనియర్ నాయకుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ. కట్ట సుబ్బరాయుడు. బొడ్డే వెంకటరమణ. ఎంపీటీసీ సుంకేసుల భాష. మౌలాలి. లాయర్ రాందాస్. ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహ. రోశయ్య. గఫూర్. వెంకటసుబ్బయ్య. తెలుగు దేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రిని అవమానపరిచే వ్యాఖలు సహించేది లేదు

**కలసపాడు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కలసపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు కల్లూరి దుగ్గిరెడ్డి తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ విలువలకి విరుద్ధమనివారుఅన్నారు.రాజకీయాల్లో విమర్శలు నిర్మాణాత్మ కంగా ఉండాలి గానీ, వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లా డటం తగదని స్పష్టం చేశారు. గతంలో కూడా అసెంబ్లీ వేదికగా చంద్ర బాబును కుటుంబాన్ని అవ మానించిన చరిత్ర అంబటి రాంబాబు



దేనని గుర్తు చేశారు.వైసీపీచేసినతప్పులను కప్పి పుచ్చుకోవడా నికి, ప్రజలనుదృష్టిమళ్లించేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమని మండిపడ్డారు. ప్రజలు ఇప్పటికే అలాంటి వైఖరికి గట్టి తీర్పు ఇచ్చారు, అయినా మార్పురాలేదు.. ఇలాంటి మా టలు మా ట్లాడటందురదృష్టకరమనివారుఅన్నారు.ముఖ్య మంత్రిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్నిఎట్టిపరిస్థితు ల్లోనూ సహించబో మని, వెంటనే బేషరతుగాక్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ప్రజాప్రతి నిధిగా, మాజీమంత్రిగా,పనిచేసినఅంబటిఇలాంటి వ్యాఖ్య లుచేయ డం సిగ్గుచేటుఅనితెలుగుయువత అధ్యక్షుడుకల్లూరి దుగ్గిరెడ్డి అన్నారు

# భక్తుల సౌకర్యమే మా కర్తవ్యం

– శివయ్య సన్నిధిలో శివరాత్రి ఏర్పాట్లు

– చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డి, ఈఓ నాయక్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పొలతల లో రానున్న శివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వివిధ రకాల అభివృద్ధి పనులలో సిబ్బంది చురుగ్గా పాల్గొనడం గమనార్హం... ఈ క్రమంలో ముఖ్యంగా భక్తులకు స్నానాల ప్రక్రియ అతి ముఖ్యమైన ఘట్టం.. వారి స్నానాల కోసం కోనేరు లను ముందస్తు ప్రణాళికలో భాగంగా శుభ్రం చేస్తూ కోనేటి కి ప్రహరీ గోడలను నిర్మిస్తూ ఉండటం విశేషం..



# అంబటి రాంబాబు వ్యాఖ్యలు సిగ్గుచేటు

ఒంటిమిట్ట మండల క్లస్టర్ ఇంచార్జి తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;** రాష్ట్ర ముఖ్యమంత్రిని ఉద్దేశిస్తూ అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు క్షమించరానివి అని, ప్రజాక్షేత్రంలో ఉన్న నాయకులు హుందాగా ఉండాలి కానీ ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేడు అధికారం పోయిన అదే బూతు పదజాల సంస్కృతి కొన సాగిస్తున్నారు. నాడు అసెంబ్లీ సాక్షిగా నారా చంద్రబాబు నాయుడు సతీమణిని అవమానిస్తున్న మాట్లాడించారు. పవన్ కళ్యాణ్ ని కుటుంబ సభ్యులు మీద విచ్చలవిడితనంతో “ల“కారాలు భాషలతో ద్వారంపూడి, బోరగడ్డ తోను మాట్లాడించారు. నేడు అధికారం పోయిన కూడా అదే పందా కొనసాగిస్తున్నారు. సమాజంలో అసమానతలు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసిపి నాయకులు వికృత పదజాలాలతో మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఉద్దేశిస్తూ విచక్షణ కోల్పోయి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలనీ ఒంటిమిట్ట టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.

# పౌర్ణమి సందర్భంగా హోమాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆది వారంమాఘమాస పౌర్ణిమసందర్భంగాఆలయంలో స్వామివారికి అమ్మవారికి తెల్లవారుజామున నుండిస్వామివారికిమహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషే కములు, అమ్మవారికి కుంకుమార్చనలు అలాగే ఉదయం 6 గంటలకు గోపూజతోప్రారంభమై చండీమహాహోమాలుఆలయచైర్మన్‌వంగల నారాయణ రెడ్డి,పాలక మండలిసభ్యులఆధ్వర్యంలోఅర్చకస్వాములచేఘనంగా జరిగాయి

# పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పుట్టినరోజు వేడుకలు

▪ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ▪ సంబరాలు చేసుకున్న నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా పనిచేస్తున్న మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పుట్టినరోజు వేడుకలు ఆదివారం పండుగ వాతావరణంలో జరిగాయి. ఇందులో భాగంగా పట్టణంలో వివిధ చోట్ల టిడిపి నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నిచోట్ల జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై అందరిలో ఆనందం నింపారు. ఉదయం నుండి తన నివాసం వద్ద ఆయన అందుబాటులో ఉండగా నియోజకవర్గ నలుమూలల నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలివచ్చారు. ఈ వేడుకలకు అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు హాజరై పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుగావాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ మదనపల్లె ఎమ్మెల్యేగా రెండోసారి విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారని,ఇదే ఆయన నాయకత్వానికి నిదర్శనమన్నారు. బలమైన ముస్లిం మైనార్టీ నేతగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ప్రజలతో అనునిత్యం మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తూ,నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ అనతికాలంలోనే ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులను ఆదర్శంగా తీసుకొని ప్రజారంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. నిరంతరం ప్రజల శ్రేయస్సుకై పరితపించే షాజహాన్ బాషా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఇక తమ అభిమాన నాయకుడి పుట్టినరోజుని పురస్కరించు కొని పట్టణంలో ప్రధాన కూడళ్లు,ఇతర ప్రదేశాల్లో బ్యానర్లు పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై అంతులేని అభిమానం చూపిన నాయకులు,కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ఎంతో క్రమశిక్షణ కలిగిన పార్టీ అని





అటువంటి పార్టీలో తాను ఎమ్మెల్యేగా పనిచేయడం గర్వంగా ఉందన్నారు. ఏపీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు అంకితభావంతో పనిచేస్తున్నారని, వారి ఆదేశాల మేరకు పనిచేస్తూ మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. ఇక్కడి ప్రజల దశాబ్దాల కల అయిన జిల్లా ఆకాంక్షను నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి అందరూ రుణపడి ఉంటామన్నారు. తన పుట్టినరోజు వేళ నియోజకవర్గం వ్యాప్తంగా సేవాకార్యక్రమాలు నిర్వహించి,పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, భవిష్యత్తులో అందరి ఆదరాభిమానాలు తనపై ఇలాగేకొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,పచ్చిపాల తులసి,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకట రమణారెడ్డి,డ్యాన్స్ రెడ్డి శేఖర్,రామిశెట్టి ఆంజనేయులు,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),మోడెం సిద్ధప్ప,బెల్లె రెడ్డి ప్రసాద్,కందికట్ల జయచంద్ర, మెట్రో హరి,రెడ్డి రాయల్,కొత్తపాలెం చలపతి, విక్రమ్‌పెద్దఎత్తునకూటమినాయకులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన సోషల్ మీడియా కో కన్వీనర్ రాంప్రసాద్ రెడ్డి

**కడప, మేజర్‌న్యూస్;** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార్‌స్వామి ప్రాజెక్టుల సందర్శన మరియు వికసిత భారత విబిజి రాంజీ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం కడప జిల్లావీరపునాయునిపల్లి మండలంలో ఉన్నటు వంటి సర్వరాయ



ప్రాజెక్ట్‌సందర్శనానికిచేయడం జరిగింది. అందులో భాగంగా కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో కిసాన్ మోర్చా నాయకులతో కలిసి కుమార్ స్వామి ని కలవడం జరిగింది. కడప జిల్లా అధ్యక్షుడు జంకిటిసుబ్బారెడ్డి, ఏపీమార్క్ ఫీడ్ స్టేట్‌డైరెక్టర్ వంగలశశి భూషనరెడ్డి ఇతరకిసానమోర్చానాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంలో ఆసుపత్రిలో ఉన్న పెన్షన్ భరోసా

తిరుపతి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు పెన్షన్ అందించిన రాజు కుంట నరసింహ



**చిట్వేలి, మేజర్ న్యూస్;** పెన్షన్ అన్న పదం ఆ ఇంటికి ఆ కుటుంబ సభ్యులకి భరోసాల ఒకటవ తేదీ తెల్లారకముందే ఇంటి వద్దకు తలుపు తట్టి పెన్షన్ అందించే కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది. ఈ నేపథ్యంలో ఆదివారం, పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి తెల్లవారుజామునుండే ఇంటింటి తలుపు కొట్టే కార్యక్రమం మొదలు కాగా తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ,చిట్వేలి మండల పరిధిలోని రాజు కుంట పంచాయతీకి చెందిన చింతల చేలికా గ్రామానికి చెందిన పిల్లి పోగు చిన్నక్క, ఇను కోలు ఈశ్వరయ్య, అనారోగ్యం కారణంగా కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారికి నేనున్నానంటూ చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, సంబంధిత అధికారిని వెంటబెట్టుకుని తిరుపతి ఆసుపత్రికి తీసుకువెల్లి ఫింగర్ వేయించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు సేవ అన్న పదానికి పూర్తిదాయకుడు గుత్తి నరసింహ, కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు కుంట నరసింహ, మాట్లాడుతూ లబ్ధిదారులకు పెన్షన్ అందించిన అప్పుడు వారి కళ్ళల్లో ఆనందం మరువలేనిది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీకి కట్టుదిట్టమైన పథకంతో ముందుకు వెళుతూ పెన్షన్ దారులకు నేనున్నానని పెద్ద కొడుకుల భరోసా ఇస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు ,అని అటువంటి ఆదర్శాల విశ్వాసాలు ఉన్న వ్యక్తిగా ఆయన నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్న వారి కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.



# బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు బంగారు చిలుక..!

- మాఘ పౌర్ణమి సందర్భంగా దాతలచే అభిషేకాలు
- వేద పండితులచే ప్రత్యేక పూజలు..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో దాతల సహకారముతో బంగారు చిలకను తయారు చేయించారు. ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు ,కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు, ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి సందర్భముగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో దాతల సహకారముతో బహూకరించిన బంగారు చిలుకను వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహానికి అమ్మవారికి అలంకరించి మాఘ పౌర్ణమి సందర్భంగా 102 ఆర్యవైశ్య దంపతులచే ప్రత్యేకముగా తెప్పించిన నవగంగ నదిజలాలతో సుగంధ ద్రవ్యాలతో ప్రధాన అర్చకులు సుబ్బ నరసయ్య ఆధ్వర్యంలో వేద మంత్రచాలని నడుమ అమ్మవారి నామస్మరణలతో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి నగరేశ్వరుడిని ఆర్యవైశ్య దంపతులచే అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేక పూజా కార్యక్రమం అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా తెప్పించిన పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. మాఘ పౌర్ణమి రోజున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే సకల దోషాలు తొలగిపోతాయని రాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందోత్సవాల నడుమ జీవిస్తారని వేద పండితులు సుబ్బ నరసయ్య తెలిపారు. ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు దాతలను పేరుపేరునా పిలుస్తూ అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొనేలా చేసినందుకు ఆర్యవైశ్య వర్తక సంఘం సభ్యులను అదేవిధంగా మహిళా మండలి సభ్యులను దాతలు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బంగారు చిలక కు సహాయ సహకారాలు అందించిన దంపతులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమం మనందరం పట్టు శాలవతో సన్మానించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి సుబ్బారావు కార్యదర్శి కురిమి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు చలపాటి రవికుమార్. యాదాల కృష్ణమూర్తి, గుబ్బ వెంకటేశ్వర్లు, వర్తక సంఘం సభ్యులు బచ్చు సుధాకర్ కొండపల్లి సాయి మురళి విశ్వనాథం శ్రీరాములు వందవాసి వెంకటరమణ, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం కార్యదర్శి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజా మాజీ ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ ప్రముఖ ఆయిల్ మర్చంట్ వ్యాపారి పరిటాల వెంకటేశ్వర్లు. మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి అధ్యక్షురాలు దేవత లలిత కార్యదర్శి ధనమ్మ తదితర మహిళా మండలి సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.





# పీటర్ రాక్ చర్చిలో ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

– పేద మహిళలకు చీరలు పంపిణీ – షాజహాన్ బాషాను సన్మానించిన బోనాసి జాన్ బాబు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్బిఐ కాలనీ నందు గల పీటర్ రాక్ చర్చిలో ఆదివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో శాసనసభ్యులు జహ పాల్గొని ఆశీర్వాదాలు పొందుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,పేద మహిళలకు బట్టలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి,నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే జహ అని కొనియాడారు.అన్ని కులాల వారికి,అన్ని మతాల వారికి అండగా నిలుస్తున్నారన్నారు.ముఖ్యంగా క్రైస్తవుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని గుర్తుచేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు అడుగు జాడల్లో నడుస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారని ప్రశంసించారు.ప్రజాసేవ పరమావధిగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు .అనం తరం ఎమ్మెల్యేని బోనాసి జాన్ బాబు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ పౌలు,పాస్టర్ దేవమణి, జీవరాజు, క్రీస్తుదాసు, అభిషేక్,శామ్యూల్, ఆర్.పి జాఫరన్నీషా,ప్రేమమ్మ, శాంతమ్మ,పద్మ, సునీత,కృప, మల్లేశ్వరి, సులోచన, నిర్మల, గిరిజ, శ్యామలమ్మ,ఇందు,మహిళలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబుపై భౌతిక దాడి దారుణం

– రాయల్ కాపునాడు రాష్ట్ర యువజన అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, కాపునేత అంబటి రాంబాబుపై భౌతిక దాడి దారుణమని రాయల్ కాపునాడు రాష్ట్ర యువజన అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహం ప్రాంగణంలో కాపు, బలిజ నేతలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏపి సిఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై అంబటి నివాస, కార్యలయంపై భౌతిక దాడులకు దిగడం సమంజసం కాదన్నారు. నిజంగా అంబటి రాంబాబు అలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటే నిజనిర్ధారణ తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకోవాలో తప్ప.. ఈవిధమైన దృష్ట సంస్కృతీ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని అభిప్రాయపడ్డారు. అలాగే గతంలో కూడా కాపు నేతలైన వంగవీటి మోహన్ రంగా, ముద్రగడ్డ పద్మనాభం, ప్రస్తుతం అంబటి రాంబాబు లపై దాడులు పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గ నేతల భవిష్యత్తుని చరిత్రలో చెరిపే విధంగా.. తయారు కావడం అత్యంత శోచనీయం అన్నారు. దీంతో తమ మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. తమ కాపునేతలు రాజకీయ ఎదుగుదల క్రమంలో ప్రభుత్వాల తీరు అసహనాన్ని వ్యక్త పరుస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత అధికారంలో ఉన్న ప్రభుత్వం కాపు, బలిజ సామాజిక వర్గంతో ఏర్పడిందని చెప్పుకోచ్చే క్రమంలో ఈవిధమైన కాపునేతలపై దాడులు అమానుషమని తెలిపారు. ఇలాంటి విష సంస్కృతిని ఎన్నటికీ ప్రోత్సాహించరాదని, అధికారం ఎవరికి శాస్వతం కాదనే విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, మునేష్, నాయకులు కొత్తూరు జగన్, సిద్దారెడ్డి, అంజీ, మోహన్ పవర్, శ్రావణ్, లోకేష్, బాలాజీ, అన్నయ్య, సుధాకర్, గోపి, ప్రశాంత్, సుకర్ణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిడిపి నాయకులు..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :**
ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్లు కూడలిలో ఆదివారం రాష్ట్ర మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు కట్ట దొరస్వామి నాయుడు, ములకలచెరువు మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో నిన్నటి రోజున వైసీపీ నాయకులు అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి ,ముత్తుకూరు మౌలా జెసిబి, సుధాకర్ నాయుడు, కొమ్మిరి నాగమల్లప్ప ,అగ్రహారంజహీర్,తంబళ్ల శివన్న, కక్కల సుదర్శన, శంకర్ నారాయణ, విజయ్ కుమార్ ,రామకృష్ణం రాజు, శంకర ,ఉమా శంకర్, నాగేంద్ర రెడ్డప్ప, గాండ్లరెడ్డప్ప,నారాయణస్వామినాయుడు ,సుధాకర్ నాయుడు,ప్రతాప్,మధు ,రాము, కే సురేంద్ర, డ్రైవర్‌శ్రీనివాసులు,పాతకోటశ్రీనివాసులు, చాను, లక్ష్మీనారాయణ, రాజశేఖర్ సోమశేఖర్ నాయుడు, సోము, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా షూటింగ్ బాల్ జట్లుకు విద్యార్థులు ఎంపిక..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు ఆక్స్ఫర్డ్ సిబిఎస్సీ పాఠశాలలో ఆదివారం అన్నమయ్య జిల్లా షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాల బాలికల జట్లు ఎంపిక చేసినట్లు అన్నమయ్య జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి గౌతమి తెలిపారు. ఎంపికైన జిల్లా జట్లు త్వరలో పల్నాడు జిల్లా సత్తెనపల్లె లో జరిగే 8 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటుందని , ఎంపికైన జట్లు రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ చూపాలని ఆక్స్ఫర్డ్ పాఠశాల ఛైర్మెన్ సనత్ కుమార్, ప్రిన్సిపల్ శిద్దారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ షూటింగ్ బాల్ గేమ్ కన్వీనర్ నరేష్ బాబు, జిల్లాషూటింగ్ బాల్ అసోసియేషన్ సభ్యులు భారతి, మురళి, మదనపల్లి స్కూల్ గేమ్స్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శివశంకర్, శారద స్కూల్ పీఏటి నజీర్. మురళి, వ్యాయామ ఉపాధ్యాయులు, సుగుణ, రేష్మ జ్యోతిలక్ష్మీ ,శివ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపికైన బాలికల జట్టురుషిత, మానస , ప్రియా ప్రవల్లిక కన్నెమడుగు, కరీమున్నీసా మోడల్ స్కూల్ తంబళ్లపల్లె, అశ్విత ఆక్స్ఫర్డ్ స్కూల్ ,ములకల చెరువు, కీర్తన చరిత తులసి పుంగనూరు, దీక్షా లిఖిత కేజీబీవీ ములకలచెరువు, హిందూ , పూజిత కేజీబీవీ,పిటిఎం.స్టాండ్ బైలుగా శ్రీ లహరి ,సౌజన్య,మహిన సింధు బాలుర జట్టుగౌస్ మొహిద్దీన్,అర్షద్ఏపీమోడల్ స్కూల్, తంబళ్లపల్లె, గణేష్ ,అభినయ్ చింతపర్తి, సాయి కిరణ్, పురుషోత్తం,గురుకులపాఠశాల బీ.కొత్త కోట, మిథున్ ,నవీన్‌ఆక్స్ఫర్డ్‌స్కూల్, ములకల చెరువు, పురుషోత్తం నాయక్,తులసిరామ్‌శారద స్కూల్, ములకల చెరువు,గౌస్‌అజాం,మోక్షిత్‌సాయిబసిని కొండ, స్టాండ్‌బైలుగావిశ్వతేజనాయక్, విష్ణువర్ధన్ నాయక్, సాయిప్రకాశ్‌లుఎంపికైనట్లుఅన్నమయ్య జిల్లా షూటింగ్‌బాల్‌అసోసియేషన్‌కార్యదర్శిగౌతమి తెలిపారు.

# పౌర్ణమి సందర్భంగా లలితాదేవికి కుంకుమార్చన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మాఘ శుద్ద పౌర్ణమి సందర్భంగా ఆదివారం స్థానిక పాత మార్కెట్‌లోని లలితాదేవి, రతనాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, పూజలు, మహా నివేదన, మహా మంగళహారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# వెంకటేశ్వర స్వామి పేరెత్తే అర్హత కూడా వైసీపీ వారికి లేదు

మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వెంకటేశ్వర స్వామి పేరెత్తే అర్హత కూడా వైసీపీ వారికి లేదని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమల లడ్డూ లో జంతువుల కొవ్వు తో కలిసిందని గుజరాత్ ఎన్.డి.డి.బి తెలిపిందని, దాని ప్రకారమే ముఖ్యమంత్రి, మంత్రులు వ్యాఖ్యానించారని, సిట్, సిబిఐ విచారణలో కూడా నకిలీ నెయ్యి అని తెలితే, వీరు ఆ రిపోర్ట్ ను దాచి ప్రజలనుతప్పుదారి పట్టించేలా వెంకటేశ్వర స్వామి ఆలయాలలో పూజలు చేయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలు బాధాకరమన్నారు. అసలు వారి ప్రవర్తన వలన 11 సీట్లకు పడిపోయిన ఇంకా వారికి బుద్ధి రావడంలేదని, ప్రజలే వారికి తగిన గుణపాఠం తెలపాలని సూచించారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపికీ మళ్లీ టోపి

– రైతు పట్ల చిన్నచూపు



**వేంపల్లె మేజర్‌న్యూస్:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈసారి కూడా రాష్ట్రానికి మొండిచేయి చూపిం చడం జరిగిందని, ఏపికి మళ్లీ టోపి పెట్టడం జరిగిందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. ఈసారి కూడా రాష్ట్రానికి సంజీవిని ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై మాట్లాడక పోవడం దురదృష్టకరమన్నారు. అలాగే రాజధాని నిధుల గురించి ప్రస్తావించక పోవడంపై డబుల్ ఇంజన్ ట్రబుల్ ఇంజన్, డొక్కు ఇంజన్, డబ్బా ఇంజన్‌గా తయారైందన్నారు. అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం, వడ్డీలు చెల్లించడం తప్ప కేంద్ర బడ్జెట్ లో ఏముంది గర్వ కారణం అన్నారు. కేంద్ర బడ్జెట్ సబ్ కా వినాస్, సబ్ కా విధ్వంసక్ అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

# అంబటి రాంబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

– వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంబటిని డిస్మిస్ చేయాలి – టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** దాదాపు 50 సంవత్సరాలుగా నీతి,నిజాయితీతో తెలుగు ప్రజలకు సేవలందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి,అక్రమాలు,దౌర్జన్యాలకు నిలయమైన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అంబటి రాంబాబు వ్యాఖ్యలతో మరోసారి రుజువైందన్నారు. అడ్డదిడ్డమైన పనులు చేసే వారికి వైసీపీ ఆశ్రయంగా మారిందని విమర్శించారు. ప్రజలంటే భయం లేకుండా,నిస్సిగ్గుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దిగజారిన ప్రవర్తనకు పాల్పడినవైసీపీమాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీస్ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంబటి రాంబాబును పార్టీ నుంచి తక్షణమే తొలగించాలని, లేనిపక్షంలో వైసీపీకి భవిష్యత్తులో మనుగడే ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మినిస్టర్ మేనల్లుడు అబ్దుల్ సలాం,రూపనగుడిఉస్సేన్తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై రైతులకు చిన్న క్రేట్లు అందించండి

– సిఎం చంద్రబాబుకు ఏఎంసి చైర్మన్ జంగాల శివరామ్ వినతి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** టమోటో రైతులకు సబ్సిడీ ద్వారా చిన్న క్రేట్లను అందివ్వడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని మదనపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరామ్ కుప్పం పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబు నాయుడును కలిసి ఆదివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జంగాల శివరాం మదనపల్లె టమోటా మార్కెట్ అభివృద్ధి,టమోటా రైతాంగానికి సంబంధించిన పలు అంశలపై సిఎంతో చర్చించారు.ఇందులో ముఖ్యంగా టమోటా రైతాంగానికి మేలు జరిగే విధంగా చిన్న క్రేట్లు ఏర్పాటు చేయడానికి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నిర్ణయించిన విషయాన్ని సిఎంకు వివరించారు. చిన్న క్రేట్లు సబ్సిడీపై నేరుగా రైతాంగానికి ఇవ్వడం ద్వారా రైతులకు లాభం చేకూరుతుందని,టమోటా పంట పొలాల దగ్గరే రైతాంగం టమోటాలు గ్రేడింగ్ చేయడం ద్వారా రైతులకు,టమోటా మండి యజమానులకు,వ్యాపారస్తులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అంతేకాకుండా టమోటా ఆధారిత పరిశ్రమలను మదనపల్లె సమీపంలో ఏర్పాటు చేయాలని తద్వారా రవాణా సులభంగా వుంటుందని,రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు.ముఖ్యంగా సీజనులో టమోటా రవాణా వాహనాలు ఎక్కువ సంఖ్యలో వస్తాయని,ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని,బైపాస్ రోడ్డు,రవాణా సౌకర్యం తదితర అంశలను సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.రైతాంగానికి మేలు జరిగే విషయంపై సిఎం చంద్రబాబు నాయుడు సావధానంగా విన్నారని,సానుకూలంగా స్పందించి,సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని వెల్లడించారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు పిలుపు




**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే విధానాలను వ్యతిరేకిస్తూ జాతీయ కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12న సమ్మెకు పిలుపు నిచ్చాయని , సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు తెలిపారు ఆదివారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నందు అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి బి లక్ష్మీదేవి అధ్యక్షతన విస్తృత సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగాహాజరైరాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోర్స్ అముల్లోకి తెచ్చిందన్నారు. కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి కార్మిక చట్టాలుఅడ్డుగాఉన్నాయని, బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక చట్టాల సవరణలు, లేబర్ కోడ్స్ మూలంగా కార్మికవర్గానికి, ప్రభుత్వరంగ పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరించారు. దీనికి తోడు 8గంటల పని దినాలను 10గంటలకు పెంచుతూ తీసుకువచ్చిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలన్నారు. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేసి సంవత్సరానికి 200 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని చెప్పారు. రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని తెలిపారు. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలనీ కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా డబ్బులు విడుదల చేసి పెండింగ్లో ఉన్న క్లయిమ్స్ ను పరిష్కరించాలని పేర్కొన్నారు. స్కీమ్ వర్కర్లను ఉద్యోగ భద్రత కల్పించి ఈపీఎఫ్, ఇ.ఎస్.ఐ పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య బీమా, ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలన్నారు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం కదం తొక్కాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ జిల్లా కార్యదర్శులు సత్యనారాయణ చారి చంద్రశేఖర్ రామ్మోహన్ లక్ష్మీదేవి అన్వేష్ సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి వెంకటసుబ్బయ్య మున్సిపల్ యూనియన్ నాయకులు గోపి తిరుపాల్ విజయకుమార్ సాల్మన్ అంగన్వాడి యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి సావిత్రి సుబ్బలక్ష్మి ఆప్కాస్ యూనియన్ నాయకులు అరుణ్ శివయ్య ఐ ఎం ఎల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు దస్తగిరి రెడ్డి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర బడ్జెట్ : పాదాలు గడప దాటలేదు, మాటలు మాత్రం కోటలు దాటాయి

జిల్లా కన్వీనర్, సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ ఎ.రఘునాథరెడ్డి



**కడప సిటీ మేజర్ న్యూస్ :** తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టి మొరార్జీ దేశాయ్ తర్వాత ఆ చరిత్రను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సృష్టించారని సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కడప జిల్లా కన్వీనర్ ఏ రఘునాథరెడ్డి తెలిపారు .ఈ బడ్జెట్ లో చరిత్రాత్మకమైన ప్రతిపాదనలు ఏమీ లేవు. వృద్ధి తమ మొదటి లక్ష్యమన్న కేంద్ర బడ్జెట్ చిన్న, సన్న, మధ్యతరహా పరిశ్రమలను లను "స్కేల్ అప్' చేసి చాంపియన్స్‌గా మార్చుతామని ప్రకటించింది. కానీ కేవలం 10 వేల కేటాయింపుతో ఇది ఏమేరకు అమలవుతుంది, ప్రయోజనాలు ఎప్పుడు చేరుతాయో చూడాలి. సబ్కా సాథ్ సబ్కా వికాస్‌పై తమ రెండో కర్తవ్యం అన్న ప్రభుత్వం 7% వృద్ధి అని, 350 రకాల సంస్కరణలు చేశామని చెప్పినా, పేదలు,కార్మికులకుప్రయోజనం లేదు, కార్పొరేట్లు, ధనవంతులకే ఎక్కువ లాభం. ప్రజల ఆకాంక్షలు తమ మూడో కర్తవ్యమన్న చెప్పిన ప్రభుత్వం ఆదాయపు పన్ను స్లాబుల విషయంలో, ఆదాయం పన్ను మినహాయింపు పరిమితి పెంపు విషయంలో ఏమీ చేయలేదు. ధనవంతులు, కార్పొరేట్లకు టాక్స్ రాయితీలు ఇచ్చి అసమానతలు పెంచుతున్నారు. టాప్ 1% జనాభా 40.1% సంపద, కింది 50% జనాభా కేవలం 6% సంపద కలిగి ఉన్నారు. 80 కోట్ల మందికి సబ్సిడీ బియ్యం, ధాన్యాలు ఇస్తూ,పేదరికం తగ్గిందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ బడ్జెట్‌లో పాదాలు గడప దాటలేదు, మాటలు మాత్రం కోటలు దాటాయి !

# రోడ్డు మరమ్మత్తులు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని కెనడా బ్యాంక్ సమీపంలో రోడ్డుపనులుటిడిపిమండల కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు ఆధ్వర్యంలో ప్రారంభించారు. వర్షాలు పడినప్పుడల్లా నీరు నిల్వ ఉండి వాహనదారులకు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు వారి దృష్టికి తీసుకురావడంతో ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి గుంతగా ఉన్న రోడ్డుకు మరమతులు చేసేందుకు నిధులు మంజూరు చేయించారు ఈ క్రమంలో ఆదివారం రోడ్డు పనులు ప్రారంభించారు గుంతగా ఉన్న రోడ్డుకు మట్టి తోలి కంకర తొక్కించితారు రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు అందులో భాగంగానే రోడ్డుకు మట్టి తోలే పనులు పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు స్థానికులు పాల్గొన్నారు

# గ్రూప్ టు ఎంపికైన ఉపాధ్యాయుడు బి.వి రమణయ్య



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ 2 ఫలితాలలో కడప చిన్న చౌక్ లోని శ్రీరామ్ నగర్ కు చెందిన బి వి రమణయ్య అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (జిఏడి)గా ఎంపిక కావడం జరిగినది. ఈయన ప్రస్తుతం సిద్ధపటం మండలంలోని మంగళవాండ్ల పల్లెలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేయుచున్నారు. భార్య లక్ష్మీకళ పిల్లలు అఖిల్ భరద్వాజ్, అనూహ్య భాను కుటుంబ సభ్యుల సహకారంతో విజయం సాధించడం జరిగినది. బివి రమణయ్యకు లక్కిరెడ్డి పల్లెలోని మాజీ మండల ఉపాధ్యక్షులు వీరబల్లి వెంకటరమణ నివాస గృహంలో సన్మాన కార్యక్రమం కుటుంబ సభ్యులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి వి కే రాఘవేంద్రరావు, మాలతి ఇందిరమ్మ ఎస్ మనోహర్, ఎల్. వి రమణ,ఇస్మాయిల్ అఖిల్ భరద్వాజ్ దిలీప్ అనూహ్య భాను దీక్షిత పాల్గొన్నారు.

# మంగమ నాయుడు పార్ఠీవదేహానికి నివాళులర్పించిన గుట్ట బాబు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మంగమ నాయుడు పార్ఠీవ దేహానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్, కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు). ఆదివారం పి ఎన్ కాలనీ గ్రామం నగిరి లో మంగమ నాయుడు పార్ఠీవదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బ్రిటిష్ కాలం నుండి తౌర్జీ పొందుతూ బ్రతికిన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గురిగింజ కుంట శివకుమార్ నాయుడు, గురిగింజ కుంట వెంకట శివకుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# నిస్వార్థ ప్రజాసేవకుడు - మదనపల్లి బాద్ షా ఎమ్మెల్యే జహా



**- కొనియాడిన టిడిపి 2వ వార్డ్ ఇంచార్జి రఘుపతి నాయుడు**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నిస్వార్థ ప్రజా సేవకుడు,మదనపల్లి నియోజకవర్గం బాద్ షా ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా అని మున్సిపాలిటీ రెండవ వార్డ్ ఇంచార్జ్,టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి స్టేట్ కమిటీ డైరెక్టర్ రాగినేని రఘుపతి నాయుడు పేర్కొన్నారు.ఆదివారం రెండవ వార్డులో టిడిపి నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే,ఆయన తనయుడు జునైద్ అక్బరీలని రఘుపతి నాయుడు ఆధ్వర్యంలో పూలమాల ,శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రఘుపతి నాయుడు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు,నియోజకవర్గ అభివృద్ధికై ఎమ్మెల్యే అలుపెరగని కృషి చేస్తున్నారని కొనియాడారు.తన నివాసం వద్ద ప్రజాదర్బార్ ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధచూపుతున్నారని ప్రశంసించారు.ఆయన సాధ్యంలో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ బాబుల స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితమవుతున్న షాజహాన్ బాషా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజలకు పెద్దఎత్తున అన్నవితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో రెండవవార్డ్అధ్యక్షులుచిన్న రెడ్డెప్ప,బూత్ ఇన్చార్జిలు రామ్మోహన, రామాంజులు నాయుడు,శ్రీరాములు,శ్రీనివాసులు, రామచంద్ర ,శ్రీనివాసులు రెడ్డి,ప్రవీణ్ నాయుడు,మహబూబ్ బాషా,జగదీశ్వర్ నాయుడు,టిడిపి నాయకులు సుబ్బయ్య,రాజ్ కుమార్,పెద్ద రెడ్డప్ప మరియు తెలుగుదేశం నాయకులు,రెండవ వార్డ్ప్రజలు పెద్దసంఖ్యలోపాల్గొని జనహృదయనేతకి శుభాకాంక్షలు తెలిపారు.

# మాఘ పౌర్ణమి నాడు పుష్పగిరిలో దర్శన గందరగోళం

**- తెల్లవారుజాము నుంచి వేచిన భక్తులు.. మూసిన తలుపులు - పుష్పగిరిలో నిర్లక్ష్యమా? పౌర్ణమి మహత్యానికి తూట్లు**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో మాఘ పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు, రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన ఈ పవిత్ర క్షేత్రంలో ఆదివారం రోజున మాఘ పౌర్ణమి రావడం విశేషంగా భావించి, జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తెల్లవారుజామునే పుష్పగిరి కొండపైకి చేరుకున్నారు, శాస్త్రోక్తంగా ఈ రోజున నదిలో స్నానం చేసి స్వామివారి దర్శనం చేసుకుంటే మహా పుణ్యఫలాలు కలుగుతాయని విశ్వాసం ఉండటంతో ఉదయం 5 గంటల నుంచే భక్తులు క్యూలలో వేచి ఉన్నారు, అయితే శ్రీ చెన్నకేశవ స్వామి దర్శనం మాత్రమే కల్పించగా, శ్రీ సంతాన మల్లేశ్వర స్వామి, రాజ్యలక్ష్మి అమ్మవార్ల దర్శనానికి సంబంధించిన తలుపులు మూసి ఉంచడం పట్ల భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు, పౌర్ణమి వంటి మహత్తర రోజున, అదీ ఆదివారం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని ముందే తెలిసినా, దర్శన ఏర్పాట్లు సరిగా లేకపోవడం వల్ల భక్తులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది, ఉదయం నుంచి ఎదురు చూస్తున్నా తలుపులు తెరవకపోవడంపై ఇది దేవాలయమా, నిర్లక్ష్యమా అంటూ భక్తులు ఒకరితో ఒకరు వాపోయారు, ఈ విషయమై ఉదయం 8:20 గంటలకు ఆలయ ఈఓను ఫోన్ ద్వారా సంప్రదించగా, ఇప్పుడే కనుక్కుంటాను, ఇప్పుడే తెరిచాం అని సమాధానం ఇచ్చినట్టు సమాచారం, అయితే తెల్లవారుజాము 5 గంటల నుంచి వేచి ఉన్న భక్తులకు 8:20కి తలుపులు తెరవడం ఏమిటి అనే ప్రశ్నలకు సమాధానం లభించలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు, పౌర్ణమి రోజు, ఆదివారం, వేలాది మంది భక్తులు వచ్చిన విషయాన్ని ఆలయ అధికారులు ముందుగా అంచనా వేయలేకపోయారా, దర్శన వ్యవస్థ మొత్తం ఈఓ ఆధ్వర్యంలోనే జరుగుతుంటే, ఈ స్థాయి నిర్లక్ష్యం ఎందుకు చోటుచేసుకుంది అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి, గతంలో కూడా ఇలాగే జరిగినట్లు భక్తులు చెప్పుకొచ్చారు, భక్తుల విశ్వాసాలకు భంగం కలగకుండా, పుణ్యక్షేత్ర ప్రతిష్ఠను కాపాడేలా భవిష్యత్తులోఇలాంటిఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు, ఆలయ ఉన్నత అధికారులు దేవాదాయ శాఖ కమిషనర్ వంటి వారు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలనిభక్తులు కోరుతున్నారు, దీనిపై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ని వివరణ అడగగా దీనిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు..



# వరి కోత మిషన్ - స్కూటర్ ఢీ..

- ఆవును తప్పించిపోయి కోత మిషన్ ను ఢీకొన్న యువకులు
- ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం
- పెద్ద దండ్లురు, చౌడూరు గ్రామాల్లో విషాదం
- కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మండల పరిధి లోని ముద్దనూరు రహదారిలో చిటిమటి చింతల(పాటి ) గ్రామం వద్ద శనివారం రాత్రి రోడ్డు పక్కన నిలిచి ఉన్న వరి పంట కోత కోసే భారీ లారీ మిషన్ నిలిపి ఉంది. ఈ వాహనాన్ని ముద్దనూరు నుంచి జమ్మలమడుగు వైపుకు వస్తూ ఇద్దరు యువకులు దగ్గరికి రాగానే రోడ్డుకు అడ్డంగా ఆవు రావడంతో ఆవులు తప్పించబోయి పక్కనే ఉన్న లారీకోత మిషన్నుఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు సంఘటనా స్థలం లోనే దుర్మరణం చెందారు. జమ్మలమడుగు అర్బన్ సీఐ నరేష్ బాబు తెలిపిన వివరాల మేరకు జమ్మలమడుగు మండల పరిధి లోని పెద్ద దండ్లూరు గ్రామానికి చెందిన నాగులారం మాబు కుమారుడు నాగులారం మాబు



హుస్సేన్ ప్రొద్దుటూరు మండల పరిధిలోని చౌడూరు గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ రసూల్ బాషా కుమారుడు షేక్ అబ్దుల్ ఖాదర్ బాషా అనే ఇరువురు యువకులు స్కూటర్ పై వ్యవసాయ పని నిమిత్తం శనివారం ఉదయం తాడిపత్రికి వెళ్లి పని ముగించుకొని తిరిగి సొంత గ్రామాలకు వస్తుండగా శనివారం రాత్రి 10 గంటల తర్వాత ముద్దనూరు రోడ్డులోని పాటి గ్రామం వద్ద రోడ్డుకు అడ్డంగా వచ్చిన ఆవును తప్పించబోయి రోడ్డు పక్కనఉన్నవరికోత మిషన్ను చీకటిలో అకస్మాత్తుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీ సులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి యువకుల మృత దేహాలను జమ్మలమడుగుపట్టణంలోనిప్రభుత్వఆసుపత్రికి తరలించారు.ఆదివారం ఉదయం ప్రమాదంపై విచారించి మృతుల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఇద్దరికీ పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు అర్బన్ సీఐ నరేష్ బాబు తెలిపారు.

# 45 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1980 1981 సంవత్సరం 10వ తరగతి చదువుతున్న 45 ఏళ్ల పూర్వ విద్యార్థులు అపూర్వ,ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా వారు గత అనుభవాలను గుర్తు చేసుకుని ఒకరి నొకరు ఎలా ఉన్నారు గత అనుభవాలను గుర్తు చేసుకున్నారు పూర్వపుగురువులకు సన్మానము మరియు వారి బాగోగుల గురించి తెలుసు కోవడం జరిగిందిఅనంతరంసాంస్కృతికకార్యక్రమాలునిర్వహించారు పూర్వపు గురువులు సిద్దయ్య ,పుల్లారెడ్డి, ఏసుదాసు లను ఘనంగా సత్కరించారు పూర్వపు విద్యార్థులలో ఎంఈఓ మస్తాన్, ఉపాధ్యాయులు రామారావు, నర్సింహులు కలసపాడు మాజీ సర్పంచ్ మల్లిపెద్ది రాజా విలేకరి సుబ్బారావు పాల్గొన్నారు

# కడప జిల్లా కిషన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్‌గా కుమ్మేత లక్ష్మీనారాయణ రెడ్డి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ కడప జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా కుమ్మేత లక్ష్మీనారాయణ రెడ్డిని నియమించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి పార్టీ ప్రతిష్ట కోసం క్రమశిక్షణతో పని చేయడం వలన కడప జిల్లా కిషోర్ మోర్చా అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి మార్కె డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి పుష్పాల శ్రీనాథ్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# దువ్వూరులో అధ్వానంగా జియో సిగ్నల్

**- వినియోగదారుల తీవ్ర ఇబ్బందులు**



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో జియో నెట్‌వర్క్ సేవలు అత్యంత అధ్వానంగా తయారయ్యాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా సిగ్నల్ వ్యవస్థ సరిగా లేక కాల్ డ్రాప్స్, ఇంటర్నెట్ స్లో అవ్వడం వంటి సమస్యలతో సతమతమవుతున్నామని వారు ఆవేదనచెందుతున్నారు.దువ్వూరు మండలంలోజియోవాడే వారి సంఖ్య విపరీతంగా పెరిగినప్పటికీ, దానికి అనుగుణంగా సిగ్నల్ ఫ్రీక్వెన్సీని పెంచడంలో యాజమాన్యం విఫలమైందని స్థానికులు విమర్శిస్తున్నారు.నెట్‌వర్క్ సమస్యలపై స్థానిక జియో సిబ్బందిని సంప్రదిస్తే వారు బాధ్యతారాహిత్యంగావ్యవహరిస్తున్నారని,కస్టమర్లకుకనీస గౌరవం ఇవ్వకుండా సమాధానాలు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నెట్‌వర్క్ మెరుగుపడే వరకు ఎవరూ కొత్తగా జియో కనెక్షన్లు తీసుకోవద్దని ఇతర నెట్‌వర్క్‌ల నుండి జియోలోకి మారవద్దని బాధితులు సూచిస్తున్నారు. ఉన్న కస్టమర్లకే సరైన సేవలు అందించలేని సంస్థ, కొత్తవారిని చేర్చుకోవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. జియో నెట్వర్క్ సంబంధించిన ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దువ్వూరు మండలంలో అదనపు టవర్లను ఏర్పాటు చేయాలని, మొండిగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నా..!

– ముఖ్యమంత్రిని భేషరతుగా అంబటి రాంబాబు క్షమాపణ కోరాలి..

– తెలుగు యువత ఉపాధ్యక్షుడు జహంగీర్..



**బద్వేల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని పూర్తిగా మరిచి, సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని బూతులు తిట్టడం అత్యంత దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు.

ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నా, అవి సంస్కారబద్ధంగా, గౌరవప్రదంగా ఉండాలి. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ప్రజా జీవితంలో ఉన్న నాయకులకు ఏమాత్రం శోభించవు. ఇటువంటి వ్యాఖ్యలతో అంబటి రాంబాబు తన రాజకీయ అవగాహన స్థాయిని, సంస్కార రాహిత్యాన్ని ప్రజల ముందు మరోసారి బయటపెట్టుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం కేవలం రాజకీయ దౌర్భాగ్యమే కాకుండా, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఇటువంటి నీచ వ్యాఖ్యలను ఖండించాలి. అంబటి రాంబాబు గారు వెంటనే తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో అయినా రాజకీయ హద్దులు, సంస్కారాలు పాటించాలని డిమాండ్ చేస్తున్నానుఅని ఆయన తెలిపారు

# భాషా సాహిత్యాల ద్వారానే సామాజిక విద్య

## అరసం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్. భాషా సాహిత్యాల ద్వారానే సామాజిక స్థితిగతులు అర్థమవుతాయని, విద్యార్థులు బాధ్యతాయుతంగా మెలగడానికి ఈ విద్య ఉపయోగపడుతుందని కడప జిల్లా అరసం అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డాక్టర్ ఎన్ ఈశ్వర రెడ్డి అన్నారు. అనంతపురంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి పీజీ స్థాయి వరకు మాతృభాషలో చదువుకునే అవకాశాన్ని నూతన విద్యా విధానం ప్రతిపాదించిందని అయితే వాటి అమలు మాత్రం ద్రాక్షలా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్తమాల రచయితలు శ్రామిక వర్గ పక్షాన నిలబడి రచనలు చేయాలన్నారు. చుట్టూ జరుగుతున్న అన్యాయాలను అక్షరీకరించి సామాజిక చైతన్యానికి కృషి చేయాలన్నారు. కడప జిల్లా అరసం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు మాట్లాడుతూ పాఠశాల కళాశాలల విద్యార్థుల కోసం అరసం పక్షాన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అవి విద్యార్థుల్లో ఆలోచన తప్పక మార్పుకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అరసం సభ్యులు డాక్టర్ మూడె ప్రభాకర్ మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘం నిర్వహించడానికి తలపెడుతున్న భవిష్యత్ కార్యక్రమాలను మారుమూల ప్రాంతాల దాకా విస్తరిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులలో అరసం పట్ల చైతన్యాన్ని కలిగిస్తామన్నారు.

# అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడుకి బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి.!

## ఎల్ ఎఫ్ సి డ్యాం చైర్మన్ రమణారెడ్డి..

బద్వేల్ మేజర్ న్యూస్. టిడిపి జాతీయ అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై నింగినాటి రోజున వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు మీడియా ముందు మా నాయకుడు చంద్రబాబు నాయుడు ని కుటుంబ సభ్యులపైతీవ్ర పదజాలముతో బూతులు తిడుతూ వీరంగం సృష్టించాలని ఆయన అన్నారు. మా నాయకుడి ఆదేశాల మేరకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూడాలని తరుణంలో మమ్మల్ని రెచ్చగొట్టే విధంగా మా నాయకులను వైసీపీ నాయకులు పనికట్టుకొని విమర్శించడం పత్రికలో రాయలేనివిధంగా బూతులు తిట్టడంఅత్యంత దారుణం అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో చక్రం తిప్పగలిగిన రాజకీయ కురవృద్ధుడు ఎన్నో పదవులు అలంకరించిన నాయకుని పట్ల బూతులతో తిట్టడం పట్లవారి వైసిపి పార్టీ నాయకుల నిబద్ధతకే నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రజాక్షేత్రంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడుకి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలా లేని పక్షంలో టిడిపి కార్యకర్తల ఆగ్రహానికి గురి తప్పదని ఆయన హెచ్చరించారు.



# పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ వద్ద గౌతం అదాని

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని పార్నపల్లి సమీపంలో ఉన్న చిత్రావతి రిజర్వాయర్ వద్ద ఆదివారం ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతం అదాని తన కుమారుడు జీత్ అదానితో కలిసి హెలిప్యాడ్‌లో దిగారు. అక్కడ డీఎస్పీ మురళి నాయక్, సీఐ ఎన్.వి. రమణ, ఆర్డీవో చిన్నయ్య, తహసీల్దార్ నరేంద్ర, విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు తదితరులు బొకేలు అందజేసి వారికి స్వాగతం పలికారు.

అనంతరం వారు ప్రత్యేక వాహనాల్లో 500 మెగావాట్ల సామర్థ్యం గల పంపుడు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్‌ను పరిశీలించేందుకు వెళ్లారు. ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.2300 కోట్లుగా అంచనా వేయబడిందని, ఈ సంవత్సరం డిసెంబర్ చివరినాటికి పనులు పూర్తవుతాయని అధికారులు తెలిపారు. ఈ ప్లాంట్ పురోగతిని సమీక్షించడానికే ఆయన వచ్చినట్లు పేర్కొన్నారు.

తర్వాత గండికోట ప్రాజెక్టును కూడా సందర్శించిన అదాని, జిల్లా కలెక్టర్‌తో సమావేశమై అనంతరం తిరుగు ప్రయాణం చేసినట్లు




అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందుల శ్రీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

## తొమ్మిది రోజులు పాటు శ్రీరంగని ఉత్సవాలు





పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల వెలసిన పురాతన శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆదివారం ఉదయం అంకురార్పణ గావించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ నేతృత్వంలో వీర ఫణీంద్ర శర్మ, నాగేంద్ర ఫణీల ఆధ్వర్యంలో స్వామివారికి ఈ కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం స్వామివారినీ శ్రీదేవి భూదేవి అమ్మవార్లను పల్లకిలోంచి ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకొని వచ్చారు. స్థానిక పూలంగళ్ళవద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనంలో సూర్యప్రభ వాహనంపై ఉదయం శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కెవి రమణ, దేవస్థానం కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, మాదాచారి, పట్టాభి రామయ్య, నాగ బత్తుల శేఖర్, దశరథ రామిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్ , ఫణి రాజు మాజీ చైర్మన్ వనిదా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చంద్రప్రభ వాహనంపై శ్రీ రంగనాథుడు.

శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారు గ్రామ పర్యటన కావించారు.

# బస్టాండ్ సర్కిల్‌లో వాహనాలు తనిఖీ చేసిన డిఎస్పి ..

ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మూడు రోడ్ల కూడలిలో శనివారం రాత్రి అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ మరియు ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మదనపల్లి డిఎస్పీ మహేంద్ర పర్యవేక్షణలో ములకలచెరువు బి కొత్తకోట సిఐలు వెంకటేసులు, గోపాల్ రెడ్డి, ఎస్సై ప్రతాప్ వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ బస్టాండ్ సర్కిల్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎవరైనా చట్టవిరుద్ధ పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారులపై అస్తవ్యస్తంగా నిలిపిన వాహనాలు, ఆటోలు మరియు తోపుడు బండ్ల వల్ల సామాన్య ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను గమనించి, తోపుడు బండ్లు ఒకే వైపు ఉండేలా చర్యలు తీసుకున్నారు. రహదారి నియమాలను ఉల్లంఘించిన వాహనదారులకు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేస్తూ, ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. ప్రజల భద్రత మరియు సౌకర్యం కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు కూడా పోలీసు వారికి సహకరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కడప శిల్పారామం వేదికపై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

కడప రిమ్స్ మేజర్ న్యూస్ : శిల్పారామం సాంస్కృతిక కళావేదికపై మిస్ప వారి సహకారంతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో కడప నగరం చిన్నచౌకు ప్రాంతానికి చెందిన ఇండస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో వేదికపై నృత్య ప్రదర్శనలు ఇస్తూ దేశభక్తి గీతాలకు స్టెప్పులు వేసి అందరినీ అలరించారు. "మేమే ఇండియన్స్ మేమే ఇండియన్స్", "మీసాల పిల్ల", "రామ చిలకమ్మ" వంటి పాటలకు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లల ప్రదర్శనలను చూసిన తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో చప్పట్ల రూపంలో తమ అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలనా అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.





## బద్వేల్ పట్టణంలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థుల శిబిరం బద్వేల్ టౌను బిజీ వేముల వీరారెడ్డి కళాశాల నందు 31, 1 తేదీ లు శని ఆదివారాలు రెండు రోజుల శిబిరం జరిగింది విద్యార్థులలో దేశభక్తిని కలిగించాలనే ప్రధాన అంశంగా ఈ శిబిరం నిర్వహించడం జరిగింది. చివరగా ఒకటో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పురవీధులలో పద సంచలనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నలువైపుల నుండి కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బద్వేల్ ఖండ సంఘ చాలా రామకోటి రాజు ఖండకార్యవాహ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రచారక్ మహేష్ , సీనియర్ స్వయం సేవకులు, అనాల ప్రసాద్ పెద్ది సుధాకర్, అక్కి సంజీవరెడ్డి ఆవుల చిన్ని, పల్లె రమేష్ రెడ్డి, పెరుగు వెంకటయ్య, జయసుబ్బారెడ్డి రఘునాథ్ రెడ్డి పళ్లెం శెట్టి శ్రీనివాసులు, మధుల పల్లె సత్యం, బిజెపి నాయకులు బొమ్మన సుబ్బరాయుడు బొమ్మన విజయ్ ధర్మశెట్టి వెంకటసుబ్బయ్య ముఖం శ్రీనివాసులు మొదలగు వారు పదసంచలనంలో పాల్గొనడం జరిగింది..

## ముఖ్యమంత్రిపై అభ్యంతరకర వ్యాఖ్యలు తగదు

### - అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



పులివెందుల మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై అక్రమ, అనుచిత మరియు అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు మాజీ మంత్రి అంబటి రాంబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పులివెందుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పులివెందులకు చెందిన న్యాయశాస్త్ర విద్యార్థి మండం భాస్కర్ నాథ్ ఆదివారం అర్బన్ సీఐ సీతారామిరెడ్డి కి ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా సిఐ తో వారు మాట్లాడుతూ ఇటీవల మీడియా, ప్రజా వేదికలు మరియు సోషల్ మీడియా ద్వారా మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరంగా, అవమానకరంగా ఉన్నాయని ఈ వ్యాఖ్యలు ఒక రాజ్యాంగబద్ధమైన పదవిని అవమానించే విధంగా ఉండటమే కాకుండా, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశముందని, రాజకీయ మరియు సామాజిక విద్వేషాలను ప్రోత్సహించే స్వభావం కలిగి ఉన్నాయని ఫిర్యాదుదారు వివరించారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా చట్టపాలనపై నమ్మకంతో ఈ ఫిర్యాదు చేస్తున్నానని, పదవిలో ఉన్నా లేదా గతంలో ఉన్నా చట్టానికి ఎవరూ అతీతులు కారని ఫిర్యాదులో స్పష్టం చేశారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, వర్తించే చట్టాల ప్రకారం తగిన న్యాయ చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. దర్యాప్తుకు అవసరమైన అన్ని వివరాలు అందించేందుకు తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానని కూడా ఫిర్యాదుదారు తెలిపారు.

## ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై తక్షణ చర్యలు తీసుకోవాలి..!

### బద్వేల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బసి రెడ్డి టీవీఎస్ రవి ..



బద్వేల్ మేజర్ న్యూస్..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బద్వేల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బసి రెడ్డి రవి కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజల విశ్వాసం పొందిన నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ సంస్కృతిని దెబ్బతీసే చర్య అని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిర్మాణాత్మకంగా ఉండాలే గానీ, వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైంది కాదని స్పష్టం చేశారు. గతంలో కూడా అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి గారి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనలను ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి గారి గౌరవాన్ని దెబ్బతీసేలా ఎలాంటి వ్యాఖ్యలైనా చేసినా వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అంబటి రాంబాబు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వితంతు పింఛన్లకు నోచుకోని గిరిజనులకు బత్యాల భరోసా



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉన్న గిరిజన కాలనీలోని నివసిస్తూ భర్తను కోల్పోయి ప్రభుత్వం నుంచి పింఛను మంజూరు కానీ 207 మంది గిరిజన వితంతువులకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తన సొంత నిధులతో ప్రతినెల ఒక్కొక్క ఎస్టి వితంతు మహిళకు 1000 రూపాయల చొప్పున బత్యాల భరోసా పింఛన్లను అందజేస్తూ వారిని ఆదుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి పింఛన్లు మంజూరు అయ్యేంతవరకు సొంత నిధులతో పింఛన్లను అందజేస్తానని గట్టి భరోసా ఇచ్చారు. గిరిజన కాలనీలలో పర్యటించే సమయంలో ఆ కాల నీలకు సంబంధించిన కొందరు వితంతు మహిళలు బత్యాల వద్దకు వచ్చి భర్తను కోల్పోయి ప్రభుత్వం అందించే వితంతువు పింఛన్లకు తాము అర్హులమైనా గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్లు ఇవ్వడం లేదని, ఎంతోమంది నాయకులు, అధికారుల వద్దకు వెళ్లి మాకు పింఛన్లను మంజూరు చేయించాలని కాళ్ళ వేళ్ళపడి వేడుకున్నా ఎవరు కనికరించలేదని మొరపెట్టుకొని ఆవేదన వ్యక్తం చేయడంతో ఆయన దానికి స్పందించి. వెంటనే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గిరిజన కాలనీలో నివసిస్తూ పింఛనుకు నోచుకోని వితంతువులు ఎంతమంది ఉన్నారో సర్వే చేయించి వారికి ప్రతి నెల 1వ తేదీ కంటే ముందుగానే అనగా నిన్న 31వ తేది శనివారం అర్హులైన ఒక్కొక్కరికి సొంత నిధులతో బత్యాల భరోసా పింఛన్లను వారి వర్గీయులు ద్వారా వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తూ వారిని ఆదుకుంటున్నారు. 2024 ఏప్రిల్ నెల నుంచి ఇప్పటివరకు పింఛన్లు కు నోచుకోని గిరిజన వితంతువులకు బత్యాల తన సొంత నిధులతో పింఛన్లను పంపిణీ చేస్తుండడంతో గిరిజన కాలనీలో నివసిస్తున్న ప్రజలు, బత్యాల వర్గీయులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బత్యాల భరోసా పింఛన్లు అందుకుంటున్న వితంతు మహిళల వద నాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని స్థానికుల సమాచారంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం

### - ముదివేడులో మాజీ మంత్రి చిత్రపటాలు దగ్ధం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,ముదివేడులో తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ నేత అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడిని దుర్భాషలాడిన అంబటి రాంబాబును ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం లో హద్దులు దాటిన వ్యాఖ్యలు సరికాదని,నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మూల్యం చెల్లించుకొక తప్పదన్నారు. నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన చంద్రబాబు నాయుడు ఎప్పుడూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఖాదర్ ఖాన్,పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా,పార్లమెంటు వైస్ ప్రెసిడెంట్ పూసా మోహన్ రెడ్డి,రాష్ట్ర నాయుబ్రహణ కార్యదర్శి ప్రభాకర్,మాజీ సర్పంచ్ రుద్ర బాలకృష్ణ,డి.ఆర్ వెంకటరమణారెడ్డి,దాము రెడ్డి,నజీబ్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

### - వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ ప్రత్యేక పూజలు

### - రథోత్సవంలో పాల్గొన్న వేలాది మంది భక్తులు

**పులివెందుల మేజర్ న్యూస్:** వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ లో వెలిసిన వెంకటేశ్వర స్వామి పద్మావతి సమేత ఆలయంలో ఆదివారం వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని కనుల పండగ నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో వెంకటేశ్వర స్వామి భూదేవి శ్రీదేవి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు పులివెందుల పట్టణ ప్రజలే కాక గ్రామీణ ప్రాంతాల నుంచి వేలాది మందిగా భక్తులు తరలివచ్చారు. 10 గంటల ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి రథోత్సవాల్లోని ఉత్సవ మూర్తులకు మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వర ప్రసాదులు పట్టణ అధ్యక్షుడు హాలుగంగాధర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వేలాదిమంది భక్తుల సమక్షంలో వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ అధ్యక్షుడు హాలు గంగాధర్ రెడ్డి వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ కుమార్ల పులివెందుల అర్బన్ సిఐ సీతారాం రెడ్డి సర్వోత్తమ్ కోఆప్షన్ మెం బర్ చంద్రమౌళి కౌన్సిలర్ భార్గవి పాటు పోలీసులను ఆలయ నిర్వాహకులను అర్చకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వేలాది భక్తులను గోవిందా గోవిందా అనే నామస్మరణలతో వెంకటేశ్వర స్వామి రథోత్సవం ముందుకు సాగింది. వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పాత బస్టాండు పూలంగల్లు పాత గంగిరెడ్డి హాస్పిటల్ మీదుగా బంగారం గల వీధిలో స్వామివారి రథోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు గోవిందా గోవిందా అంటూ గోవింద నామాలతో వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు వేలాది మంది భక్తులు తరలివచ్చి వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.





# ఐదు మంది జూదరులు అరెస్టు

## – రూ23,420 వేలు స్వాధీనం

**రాజుపాళెం, మేజర్ న్యూస్:**కొర్రపాడు గ్రామం పడమర వైపు ఉన్న పెద్ద కుంట దగ్గర జూదమాడుతున్న ఐదు మంది జూదరులను అరెస్ట్ చేసినట్లు రాజుపాళెంఎస్ఐ జి.ప్రణయ్ కుమార్ రెడ్డి తెలిపారు రాబడిన సమాచారం మేరకు ఆదివారం జూద స్థావరంపై దాడి చేసి వారి వద్ద ఉన్న రూ23,420 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు వారిపై కేసు నమోదు చేశామన్నారు జూదం మట్కా బెట్టింగ్ నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మన విజయ్ నియామకం..!

## జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ..



**బద్వేల్ మేజర్ న్యూస్..** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి నాయకత్వంలో నూతనంగా నియమితులైన రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మన విజయ్ నియమించినట్లు ఆయన తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకుల ఆదేశాల మేరకు పార్టీ అభ్యున్నతి కోసం శ్రమించి కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికితగిన ప్రాధాన్యత ఇచ్చే పార్టీ ఏదైనా ఉందంటే ఒక బీజేపీ పార్టీ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంతో మరింత బాధ్యత పెరిగిందని పార్టీని బలోపేతం చేసేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నా నియామకం పట్ల కృషిచేసినరాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్,భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి గారికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ గారికి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ గారికి,జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు దయాకర్ రెడ్డి గారికి,నాగోతు రమేష్ నాయుడు గారికి, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి గారికి,రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి గారికి, శ్రీశైల బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు గారికి, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి గారికి మరియు నా వెంట ఉండి నన్ను నడిపిస్తున్న మా అన్న బొమ్మన సుబ్బరాయుడు గారికి మరియు ఇతర బిజెపి, బీజేవైఎం నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఈ సందర్భంగా తెలిపారు.

# కుక్కల దాడిలో 96 గొర్రెలు మృత్యువాత

## – పెద్దతిప్పసముద్రంలో పెనువిషాదం

## – అధికారులు,ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకోలు



పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో పెనువిషాదం చోటు చేసుకుంది.కుక్కల దాడిలో 96 గొర్రెలు మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన ఆదివారం పిటిఎం మండలంలో వెలుగు చూసింది.తంబళ్లపల్లి నియోజకవర్గం,పిటియం మండలం,పిడుంవారిపల్లికి చెందిన తంబళ్లపల్లి ఆకులమ్మ,నాగరాజ దంపతులు గొర్రెలను మేపుకొని కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నారు.ఈ క్రమంలో అర్థరాత్రి వేళ ఊర కుక్కలు తనగొర్రెల మందపై దాడి చేసి110 గొర్రెలు ఉండగా అందులో 96 గొర్రెలను గొంతులు కొరికి చంపేయడంతో పెనువిషాదం అలుముకుంది.96 గొర్రెలు ఒక్కసారిగా మృత్యువాత పడడంతో గొర్రెలనే నమ్ముకుని జీవిస్తున్న ఆ రైతు కుటుంబం కుదేలైంది.కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెల వల్ల సుమారు రూ.5 లక్షలపైనే నష్టం చోటు చేసుకుందని బాధితుడు వాపోతున్నాడు.ప్రభుత్వం ఆదుకోవాలని అర్తిస్తున్నాడు.కుక్కల దాడిలో గొర్రెలను కోల్పోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వమే అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వైభవంగా బీటీ కళాశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం

## – హాజరైన పూర్వ విద్యార్థి,చార్టెడ్ అకౌంటెంట్ మలిగి మధుసూదన్ రెడ్డి

## – క్రీడాకారులు,విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందజేస్తానని వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాయలసీమలోనే తొలి డిగ్రీ కళాశాలగా పేరుపొందిన బిటి కళాశాలలో తాను చదవడం అదృష్టంగా భావిస్తున్నట్లు పూర్వ విద్యార్థి,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ మలిగి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం జిల్లా కేంద్రమైన మదనపల్లిలో బీటీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత బెంగళూరు రోడ్డు ప్రారంభంలోని స్వర్గీయ అనిబిసెంట్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆ తర్వాత పూర్వ విద్యార్థులు ర్యాలీగా ఇండియన్ యూనియన్ క్లబ్ కు చేరుకున్నారు.అక్కడి నుండి బెంగళూరు రోడ్డులోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు టిఎన్ కుటుంబీకుల మామిడి తోటలో అందరూ కలిసి విందు భోజనం చేశారు.అక్కడ జరిగిన సమావేశంలో మలిగి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక బీటీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు సమావేశం కావడం జరుగుతుందని చెప్పారు.ఇందులో భాగంగా ఈ ఏడాది తమ కళాశాలలో చదివిన పూర్వవిద్యార్థులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.తాము చదివిన కళాశాల అభివృద్ధికి నిత్యం కృషి చేస్తామని పేర్కొన్నారు.

### ఎం.ఎన్ చంద్రశేఖర్ రెడ్డిపై దాడి అమానుషం

బీటీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి,మాజీ జడ్పిటిసి,మొలకలచెరువు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,తంబళ్లపల్లి నియోజకవర్గంలో మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఎం.ఎన్.చంద్రశేఖర్ రెడ్డిపై దాడి చేసిన ఘటనపై మలిగి మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.బీటీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థుపై జనసేన పార్టీ నాయకులు మైఫోర్స్ మహేష్,ఆయన సోదరుడు ఉమేష్ దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.దాడి చేసిన వారిని అరెస్టు చేసేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

### క్రీడాకారులకు అవసరమైన పనిముట్లు అందజేస్తా

బీటీ కళాశాలలో చదువుతున్న క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలను అందజేస్తానని మలిగి మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రీడలకు ఎంతో ప్రాధాన్యత వస్తుందని పేర్కొన్నారు .క్రికెట్,వాలీబాల్,టెన్నిస్,షటిల్,బ్యాట్మెంటన్ఫుట్బాల్,హాకీ,టెన్నికాయిట్ కు సంబంధించిన పరికరాలను తాను అందజేస్తానని హామీ ఇచ్చారు.క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో బీటీ కళాశాల పూర్వ విద్యార్థి,మాజీ చైర్మన్ పార్థసారథి రెడ్డి,జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి,మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,మధుసూదన్ రెడ్డి,గంగారపు గౌతమ్,వైయస్ మునిరత్నం,గుండాల రామచంద్ర,జనార్ధన్ రెడ్డి,సాయి శేఖర్ రెడ్డి,కొక్కంటి ఈశ్వర్,జీవి శివారెడ్డి,ఎస్.కే బాషా,ప్రసాద్, శివకుమార్,అలామ్,శ్రీనివాసులు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు

## – మదనపల్లి పురవీధులలో భారీ బైక్ ర్యాలీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం మదనపల్లె పర్యటనకు విచ్చేసిన సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఆయనకు క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు.మంత్రి శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ కు చేరుకోగానే టిడిపి అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఆ ప్రాంతం మారుమ్రోగే విధంగా బాణాసంచా,డప్పు వాయిద్యాలతో ఆనందోత్సాహాల మధ్య మంత్రికి స్వాగతం పలికారు.ముందుగా మంత్రి శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో పుంగనూరు ఇన్చార్జ్ చల్లా బాబు,గంగారపు రాందాస్ చౌదరి,తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,ఏఎంసి డైరెక్టర్ జంగాల శివరాం రాయల్,టిడిపి సీనియర్ నాయకుడు సీడ్ మల్లికార్జున నాయుడు,రాటకొండ బాబు రెడ్డి,ఆర్.జె.వెంకటేష్,నాదెళ్ల అరుణ్ తేజ,కంచర్ల చింటూ,యాలగిరి దొరస్వామి నాయుడు,మహబూబ్ ఖాన్,గండికోట గణేష్ బాబు నియోజకవర్గంలోని కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.